


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 130 | శనివారం 10 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 130 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 10 SATURDAY January 2026 PAGES : 8 Rs :2-00





## బస్టాండ్లు శుభ్రంగా, సుందరంగా ఉండాలి

- బాపట్ల జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్, బెంగుళూరు, ఒంగోలుకు బస్ సర్వేసులు నడపాలి
- బాగా పని చేసిన అధికారులకు గుర్తింపు ఉంటుంది: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 09 : ఆర్ టి సి బస్టాండ్లు నందు ప్రయాణికులకు సీటింగు, వెయిటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏపీ పి ఆర్టీసీ ఆర్ యం విమల,డిపో మేనేజర్లతో బాపట్ల జిల్లాలోని ఆర్టీసీ అందిస్తున్న సేవలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ టి సి బస్టాండ్లు నందు ప్రయాణికులకు సీటింగు, వెయిటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై ఉందన్నారు. బస్టాండ్ నందు ప్లాట్ ఫారములు, ప్రతి రోజు పినాయల్ తో శుభ్రపరచడం తో పాటుగా బస్టాండ్ లో ప్రాంతాలను పరిశు భ్రముగా ఉంచాలన్నారు. ప్రతి బస్టాండ్ నందు ఆర్ ఓ త్రాగు నీరు ప్లాంట్ ఏర్పాటు చేయాలని, బస్టాండ్ ఆవరణలో ఉన్న భవనాలకు, కాంపౌండ్ వాల్ చెట్ల కు పెయింటింగ్స్ వేయించాలని, ప్రయాణకులకు బస్ టైమింగ్స్ వంటి పూర్తి సమాచారం తెలియపరిసే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అనవసరమైన బ్యానర్స్ కట్ అవుట్లను తొలగించాలన్నారు. బస్టాండు ల నందు మరుగుదొడ్లు మర్మతులు వెంటనే చేయాలని ఆదేశించారు. డ్రైవర్లు, కండక్టర్లు ఆర్ టి సి అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవలన్నారు. ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా నడుచుకొనే విదంగా మరియు డ్రైవర్లు రాష్ డ్రైవింగ్ చేయకుండా శిక్షణలు ఇవ్వాలన్నారు.ఆర్ టి సి సంస్థ ద్వారా ప్రజా సానుకూలత పెంచే విదంగా ఆర్ టి సి అధికారులు సిబ్బంది పని చేయాలన్నారు. ఆర్ టి సి పై ప్రయాణకులకు నమ్మకం కలిగే విధంగా ఆర్టీసీ అధికారులు పనిచేయాలని బాగా పని చేసిన అధికారుల కు అవార్డులు అందజేయడం జరుగుతుందన్నారు.హైదరాబాద్, బెంగళూరు ముఖ్య పట్టణాలకు బాపట్ల జిల్లా కేంద్రం నుండి బస్సులు నడపాలని ఆర్ఎం ను ఆదేశించారు. బాపట్ల జిల్లా కేంద్రం నుండి హైదరాబాదుకు ఇంద్ర ఏసి బస్సులు 2 సర్వీసులు నడపాలని, అదేవిధంగా జిల్లా కేంద్రం నుండి రేపల్లెకు ఎక్స్ప్రెస్ బస్ నడపాలని, చీరాల బాపట్ల పొన్నూరు తెనాలి కి, బాపట్ల చీరాల,ఒంగోలు కు,బాపట్ల చుండూరు మోదుకురు కు బస్ నడపాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ఇంకొల్లు,బుధవాడ,అద్దంకి కి బస్ నడపాలని,బాపట్ల నుండి పర్చూరు కు బస్సులు పెంచాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా జిల్లా కేంద్రం నుండి వివిధ ప్రాంతాలకు ప్రత్యేకంగా 30 బస్సు సర్వేసులు నడపడం జరుగుతుందని రీజనల్ మేనేజర్ విమల జిల్లా కలెక్టర్ కు తెలియజేసారు. ఈ సమావేశంలో చీరాల,రేపల్లె డిపో మేనేజర్లు జె.శ్యామల, వెంకటరమణ, ట్రాఫిక్ సుపెరువైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు



రాయల్ జర్నలిజం (పర్చూరు), జనవరి 09:
జగన్ హయాంలో సాగిన అరాచక, రాక్షస పాలనకు ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, రైతుల ఆస్తుల హక్కులను సైతం తనవేనన్నట్టు జగన్ వ్యవహరించారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. శుక్రవారం యద్దనపూడి తాహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజాపాలనను ముందుకు తీసుకెళ్తోందని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. పాస్ పుస్తకాలపై కూడా తన ఫోటోలు వేయించుకొని కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో భూ రికార్డులు చిందరవందరయ్యాయని, ఇష్టానుసారంగా రీసర్వేలు చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఎమ్మెల్యే ఏలూరి ఆరోపించారు. పేదల భూములను కబ్జా చేసే స్థాయికి వైసీపీ పాలన దిగజారిందన్నారు.ఈ పరిస్థితులకు ముగింపు పలుకుతూ, కూటమి ప్రభుత్వం ఇస్తున్న పాస్ పుస్తకాలపై కేవలం ప్రభుత్వ రాజముద్ర మాత్రమే ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. భూ వివరాలను సులభంగా తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేసి, రికార్డుల తారుమారుకు ఆస్కారం లేకుండా చేశామన్నారు. రైతుల ఆర్థిక భద్రత కోసం అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని, అలాగే వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, యంత్ర పరికరాలకు సబ్సిడీలు అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా రెవిన్యూ క్లినిక్‌లు నిర్వహిస్తూ రైతుల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం రెవిన్యూ, ఇతర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, భూ సమస్యలు, రైతుల అర్జీలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తూ, భూ అక్రమాలకు పూర్తిస్థాయిలో చెక్ పెడుతున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు,తాసిల్దార్ రవి కుమార్, డిప్యూటీ తాసిల్దార్ విష్ణు, సర్పంచ్ రేణుకా బాలకోటయ్య, జెడ్పీటీసీ లక్ష్మనారాయణమ్మ,నాయకులు నల్లపునేని రంగయ్య, రావిపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, తారక రామారావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో సత్తా చాటిన బాపట్ల జిల్లా హెడ్ కానిస్టేబుల్

**షాట్‌పుట్, డిస్కస్ త్రోలో పసిడి పతకాలు, జావలిన్ త్రోలో రజత పతకం**

**2026 ఏప్రిల్ నెలలో థయిలాండ్‌లో జరగనున్న వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌కు ఎంపిక**

**అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో కూడా సత్తా చాటాలి**

**బాపట్ల జిల్లా పోలీస్ శాఖకు ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేయాలి**

**జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్**



రాయల్ జర్నలిజం (బాపట్ల) జనవరి 09:
జాతీయ స్థాయిలో జరిగిన ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ -- 2026లో మూడు పతకాలు సాధించి, అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీలకు ఎంపికైన బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సిహెచ్. నాగరాజును జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు. హెడ్ కానిస్టేబుల్ నాగరాజు శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి, హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి క్రీడలలో గెలుపొందిన పతకాలు, సర్టిఫికెట్లను చూపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అతడిని పతకాలతో సత్కరించి, ప్రశంసా పత్రాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.నాగరాజు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో జనవరి 6, 7 తేదీలలో ఎయిమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ -- 2026 క్రీడా పోటీలలో అథ్లెటిక్స్ విభాగంలో 40 ప్లస్ కేటగిరీలో పోటీపడి, షాట్‌పుట్, డిస్కస్ త్రో లలో పసిడి పతకాలు, జావలిన్ త్రో లో రజత పతకం సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరచడం ఎంతో అభినందనీయమన్నారు .జాతీయ స్థాయిలో జరిగిన ఈ క్రీడా పోటీలలో తన సత్తా చాటి, రానున్న 2026 ఏప్రిల్ నెలలో థయిలాండ్ దేశంలో జరగనున్న వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడలకు అర్హత సాధించడం బాపట్ల జిల్లా పోలీస్ శాఖకు ఎంతో గర్వకారణమని కొనియాడారు. విధి నిర్వహణతో పాటు క్రీడలలో కూడా నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగుతూ జాతీయ స్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయిలో జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువస్తుండడం ఇతర పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది క్రీడలలో పాల్గొంటూ ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని పాటించాలని పిలుపునిచ్చారు. రానున్న 2026 ఏప్రిల్ నెలలో థయిలాండ్‌లో జరగనున్న వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో కూడా సత్తా చాటి, దేశానికి, రాష్ట్రానికి, జిల్లా పోలీస్ శాఖకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్.నాగరాజు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల పట్టణ అభివృద్ధికి మూడు కోట్ల రూపాయల నిధులు



రాయల్ జర్నలిజం బాపట్ల జనవరి 09:
కొత్త సంవత్సరంలో సరికొత్త ప్రగతితో బాపట్ల పురపాలక సంఘంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందమైన నగరంగా బాపట్లను ఆవిష్కృతం చేసే క్రమంలో ఆయా నిధులను వెచ్చించేందుకు నిర్ణయించారు. భవిష్యత్తులో మరిన్ని నిధులను సమకూర్చటంతో పాటు, పట్టణ పరిధిలో అన్ని మౌలిక వసతులను మెరుగుపరిచే దిశగా చర్యలు చేపడుతున్నారు. లక్ష జనాభా కు సమీపంలో ఉన్న జిల్లా కేంద్రం బాపట్లను అన్ని విధాల అభివృద్ధి చేసే అవకాశాలపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే కొత్త ఏడాదిలో తొలిసారిగా బాపట్ల పురపాలక సంఘానికి మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరైనట్లు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తో కలసి బాపట్ల విజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే బాపట్ల పురపాలక సంఘంలో గత ఏడాది పాతిక కోట్ల రూపాయల పైచిలుకు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయటం జరిగిందని చెప్పారు. రోడ్ల నిర్మాణం, అందమైన పార్కులు, చెత్త సేకరణకు సంబంధించి దాదాపు 8 కోట్లతో నిర్మాణాత్మకమైన ప్రణాళిక అమలు చేయడం జరిగింది. సెంట్రల్ లైటింగ్ , గ్రీనరీ కోసం కోటి రూపాయల వరకు వెచ్చించారు. తాజాగా ఒక దశాబ్ద కాలంగా మరమ్మత్తులకు నోచుకోని మంచినీటి పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వం మంజూరు చేసిన మూడు కోట్ల రూపాయలతో తాజాగా టీచర్స్ కాలనీ లో బైపాస్ రోడ్డు ను కలుపుతూ కోటి రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. చిల్లర గొల్లపాలెం కాలనీలో డ్రైనేజీల నిర్మాణం కోసం 30 లక్షలు కేటాయించారు. రాజీవ్ గాంధీ కాలనీలో డ్రైన్ల ఏర్పాటుకు 50 లక్షలు, 11వ వార్డు శ్రీనివాసన్ నగర్ కాలనీలో 10 లక్షలు డ్రైనేజీల అభివృద్ధికి వెచ్చించబోతున్నారు. వివేకానంద కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి పది లక్షలు, పాలిటెక్నిక్ కళాశాల వద్ద బీటీ రోడ్ల కోసం కోటి రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. భవిష్యత్తులో బాపట్ల పట్టణ అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించేందుకు కృషి జరుగుతున్నట్లు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల అభివృద్ధికి నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, పురపాలక మంత్రి నారాయణ , మంజూరుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కృతజ్ఞతలు తెలిపారు.

## సూర్యలంక బీచ్ లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 09
బాపట్ల మండలం సూర్యలంక సముద్ర ప్రాంతంలో అభివృద్ధి పనుల పురోగతిని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సూర్యలంక బీచ్ ని ప్రపంచ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు స్వదేశీ దర్శన్ 2.0 కింద రూ 97 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న పనులపై ఆయన ఆరా తీశారు. అభివృద్ధి పనులకు సంబంధించి నిర్మాణాలకు కేటాయించిన స్థలమును మ్యాప్ ద్వారా ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పనులు వేగంగా ఒకదాని వెంట ఒకటి జరగాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. సూర్యలంక బీచ్ లో చేపట్టిన పనులన్నీ సెప్టెంబర్ నెలాఖరు లోపు పూర్తి చేయాలని, పనుల పురోగతికి సంబంధించి వారం వారం నివేదికను అందజేయాలని ఆయన పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల తహసిల్దార్ షేక్ సలీమా, ఎంపీడీవో బి.బాబురావు ,బాపట్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు మండల సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణీకుల నుండి అధిక చార్జీలు వసూలు కఠిన చర్యలు

## జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 09 :**
పండగ ముసుగు లో ప్రయాణీకుల నుండి అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి బస్ ఆపరేటర్లను హెచ్చరించారు. శుక్రవారం స్థానిక జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో బస్ ఆపరేటర్లతో నిర్వహించిన సమావేశంలో పరంధామ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సెలవుల కారణంగా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, దానిని అలుసుగా తీసుకొని అధిక చార్జీలు వసూలు చెయ్యడం తగదని పేర్కొన్నారు. ఆర్. టి. సి వారు స్పెషల్ అకేషన్స్ లో ఫిక్స్ చేసిన బస్ రేట్లకు సమాంతరంగా తమ బస్ ఛార్జీలు ఉండేలా చూసుకోవాలని ప్రైవేట్ ఆపరేటర్లను ఆయన కోరారు. బస్ లను కండిషన్ లో ఉంచుకోవాలని ఎమర్జెన్సీడోర్, ఎస్కేప్ హ్యాచెస్ ల గురించి ప్రయాణ ప్రారంభ సమయంలోనే బస్ సిబ్బంది చే ప్రయాణికులకు అవగాహన కల్పించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు తగిన అనుభవం కలిగిన వారిని మాత్రమే డ్రైవర్లుగా నియమించుకోవాలని కోరారు. ప్రయాణికులు ఏదైనా ఇబ్బంది తలెత్తినట్లైతే కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్ : 9281607001 కు కాల్ చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.బి.వి.రంగా రావు, బస్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# దేశసేవే ఎన్సీసీ లక్ష్యం: క్యాంప్ కమాండెంట్ గోపాల్ త్రిపాఠి




రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 09:
దేశసేవే ఎన్సీసీ లక్ష్యమని, ఎన్సీసీ క్యాడెట్లు దేశరక్షణలో భాగస్వాములు కావాలని క్యాంపు కమాండెంట్ కల్నల్ గోపాల్ త్రిపాఠి తెలియజేశారు. చీరాల పట్టణంలోని వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఎన్సీసీ క్యాడెట్లకు పది రోజుల పాటు నిర్వహించిన కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్--6 ఎన్సీసీ శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభ, బహుమతుల ప్రదాన కార్యక్రమానికి క్యాంపు కమాండెంట్ కల్నల్ గోపాల్ త్రిపాఠి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 10 రోజుల ఎన్సీసీ శిక్షణ శిబిరంలో కేడెట్లు పొందిన అనుభవాలు, అనుభూతులపై ఆయన కేడెట్లతో నేరుగా చర్చించారు. శిబిరాన్ని భవిష్యత్తులో ఇంకా మెరుగ్గా నిర్వహించేందుకు కేడెట్ల నుంచి విలువైన సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. శిక్షణ సమయంలో కేడెట్లు నేర్చుకున్న క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావాన్ని జీవితాంతం పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సీసీ ద్వారా పొందిన శిక్షణను జీవితంలో అమలు చేస్తూ క్రమశిక్షణ గల భారతీయ పౌరులుగా ఎదగాలని, అవసరమైతే దేశరక్షణలో భాగస్వాములు కావాలని కేడెట్లకు పిలుపునిచ్చారు. దేశసేవే ఎన్సీసీ లక్ష్యమని పేర్కొంటూ కేడెట్లందరికీ శుభాకాంక్షలు తెలిపారు. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కేడెట్లకు బహుమతులు ప్రదానం చేసి ప్రోత్సహించారు. ఈ శిబిరం కేడెట్లలో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ గుణాలను మరింత బలపరిచిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ అడ్జుటెంట్ మేజర్ బీఎస్ఆర్కె. రాజు బోయన, సుబేదార్ మేజర్ నజీర్ అహ్మద్, ఏఎన్వోలు వేదమణి, అంకరాజు, సుబేదార్ అవతార్ సింగ్, రవీంద్ర సింగ్, బీహెచ్ఎం రమేష్, హవల్దార్ దీపక్, షంషీర్ సింగ్ తదితర ఎన్సీసీ అధికారులు, జవాన్లు పాల్గొన్నారు.



# వ్యవసాయ రంగ అభివృద్ధి ద్వారానే జిల్లా పురోభివృద్ధి



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 09:**
క్షేత్రస్థాయి సిబ్బంది పని తీరుతోనే వ్యవసాయ రంగం, తద్వారా జిల్లా పురోభివృద్ధిలో పయనిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జాతీయ ఆహార భద్రత, పోషకాహార లోపం నివారణ ప్రత్యేక కార్యక్రమాలపై మండల వ్యవసాయ అధికారులతో శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రైస్ మిల్లర్ల అసోసియేషన్ హాల్ లో సమావేశం జరిగింది. అనంతరం మండల వ్యవసాయ అధికారులు రూపొందించిన నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్, వీఏవోలు రూపొందించిన క్యాలెండర్ లను కలెక్టర్ విడుదల చేశారు. యూరియా అధికంగా వినియోగించడంతో వచ్చే నష్టాలపై అవగాహన కల్పిస్తూ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ అధికారుల్లో నాయకత్వ లక్షణాలు మరింత మెరుగుపడాలని కలెక్టర్ చెప్పారు. అవి తక్కువగా ఉండడంతోనే ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేక పోతున్నామన్నారు. ప్రభుత్వ అధికారులకు ఉన్న అధికారాలను కాగితాలకు పరిమితం చేయడం కాదని సంక్షేమ ఫలాలు అట్టడుగున ఉన్న వారికి అందించడమే ముఖ్యమన్నారు. మీరు పట్టుదల, చిత్తశుద్ధితో పని చేస్తే జిల్లా ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. వ్యవసాయ రంగంలో ఎప్పటికప్పుడు ఆధునికీకరణను సంతరించుకుంటూ అధికారులు బాధ్యతతో విధులు నిర్వహించాలన్నారు. బాపట్ల జిల్లా 20 మండలాలైన తరువాత వ్యవసాయ శాఖతో తొలి సమావేశం నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. రైతులకు అందించే సేవలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ, స్పందన తెలుసుకోవడానికి ఐవీఆర్ఎస్ విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు వివరించారు. ప్రభుత్వం నిశితపరిశీలన చేస్తున్న విషయాలను అధికారులు గుర్తించుకోవాలన్నారు. ఏ గ్రామంలోనైనా ఆర్ఎస్ కె లలో సేవలు తక్కువగా ఉంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. యూరియా సంక్షభం నుంచి బాపట్ల జిల్లా బయటికి వచ్చినట్లు జిల్లా వ్యవసాయశాఖ ఇన్చార్జి అధికారి అన్నపూర్ణ తెలిపారు. సమస్య పునరావృతం కాకుండా సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళుతున్నామన్నారు. ఒత్తిడి నుంచి బయటికి వచ్చినట్లు వివరించారు. ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ధనరాజ్, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోలార్ సిస్టమ్




రాయల్ జర్నలిజం (ఒంగోలు) జనవరి 9: సామాజిక బాధ్యతతో అరామ్కో కంపెని వారు సిఎస్ఆర్ కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోలార్ సిస్టం సదుపాయం మరియు వైద్యం తోట (హీలింగ్ గార్డెన్) ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. కొత్తపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టైడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అరామ్కో కంపెనీ వారు తమ సొంత నిధులతో ఏర్పాటుచేసిన సోలార్ సిస్టంను, వైద్యం తోట (హీలింగ్ గార్డెన్) ను శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరరాజాబాబు, అరామ్కో కంపెనీ, టైడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అరామ్కో కంపెనీ వారు సిఎస్ఆర్ కింద జిల్లాలోని 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోలార్ సిస్టం ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సోలార్ సిస్టం ఏర్పాటు వలన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ముఖ్యంగా మెడిసిన్ స్టోరేజ్ యూనిట్ కు సోలార్ సిస్టం ను అనుసంధానం చేయడం వలన మందులు పాడుకాకుండా రోగులకు సకాలంలో వైద్య సేవలకు వినియోగించుటకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వినూత్నంగా వైద్యం తోట ను ఏర్పాటు చేయడం సంతోషకరమని, వైద్యానికి, ఆరోగ్యానికి ఉపయోగపడే మొక్కలను ఈ వైద్యం తోటలో నాటడం వలన పరిసర ప్రాంతం మంచి ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడే అవకాశం కలుగుతుందని, ప్రజలు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఈ ప్రదేశంలో కొంత సేపు ఉంటే మంచిదని సూచించారు. గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం అన్నీ విధాల చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, గ్రామీణ ప్రజలు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందిన్నున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రజలకు సూచించారు. కేవలం లాభాపేక్ష కాకుండా సమాజానికి తనవంతు సాయం చేయాలన్న మంచి ఉద్దేశ్యం తో మంచి కార్యక్రమాలు చేస్తున్న అరామ్కో కంపెనీ, టైడ్ స్వచ్ఛంద సంస్థ వారిని మరోసారి అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, అరామ్కో కంపెనీ ప్రతినిధులు సవ్యసాచి, రీతువర్మ, టైడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీధర్, మండల ప్రజాప్రతినిధులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సఖి వన్ స్టాప్ సెంటర్లు 24 గంటలు అందుబాటులో




రాయల్ జర్నలిజం (ఒంగోలు) జనవరి 9 : ఆపదలో ఉన్న మహిళలను మరియు బాలికలను క్రైస్ రెస్క్యూ చేయుటకు మరియు సురక్షతమైన ప్రాంతాలకు తరలించుటకు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షమ శాఖ మిషన్ శక్తి పథకం ద్వారా నిర్వహించబడుతున్న సఖి వన్ స్టాప్ సెంటర్ వారికి కేటాయించిన అత్యవసర సేవల వాహనమును శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ అయిన రాజాబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వాహనం ద్వారా అత్యవసర విపత్కర పరిస్థితుల్లో ఉన్న మహిళలు మరియు బాలికలను రక్షంచి సురక్షత ప్రాంతాలకు తరలించే వెసులుబాటు ఉంది అని ఇబ్బందుల్లో ఉన్న మహిళలు లేదా ఇబ్బందుల్లో ఉన్న పిల్లలు టోల్ ఫ్రీ నెంబర్ 181 లేదా 1098 కు కాల్ చేసి తక్షణ సేవలను పొందవచ్చు అని, సఖి వన్ స్టాప్ సెంటర్లు 24 గంటలు అందుబాటులో ఉండి తాత్కాలిక ఆశ్రయం తక్షణ వైద్య సహాయం, పోలీస్ సహాయం, న్యాయ సహాయం, కౌన్సిలింగ్ మరియు తదితర సేవలను అందజేస్తాయని కావున అవసరమైన మహిళలు ఈ సేవలను వినియోగించుకోవాలని మరియు మహిళలు మరియు పిల్లల యొక్క సమస్యల గురించి వాటి పరిష్కార మార్గాల గురించి జనంలో ఓఎస్సీ మరియు డీసీపీయుల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలియపరిచారు జండా ఊపి అత్యవసర రెస్క్యూ వాహనమును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సువర్ణ, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ జ్యోతి, సుప్రియ, డిసిపిఓ పి దినేష్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే సంస్కరణలు



రాయల్ జర్నలిజం (ఒంగోలు) జనవరి 9 : ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే రెవెన్యూ వ్యవస్థలో ప్రభుత్వం సంస్కరణలు తీసుకు వస్తున్నదని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. క్షేత్రస్థాయి సేవల్లోనూ ఈ దిశగా స్పష్టమైన మార్పు కనిపించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఒంగోలులోని కలెక్టరేట్లో నిర్వహించిన ప్రకాశం, మార్కాపురం జిల్లాల రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొని రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు సంబంధిత అంశాలపై జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణతో కలిసి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ వద్ద ఉన్న అధికారాలను డిఆర్ఓలకు, డివిజన్ లెవెల్ ఆఫీసర్ల వద్ద ఉన్న అధికారాలను తహసిల్దార్లకు ప్రభుత్వం బదలాయించిందన్నారు. ప్రజా ప్రయోజన కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయ ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రస్ఫుటంగా, నిష్పక్షపాతంగా కనిపించాలన్నారు. భూముల మ్యుటేషన్, ఆన్ లైన్, సర్వే వంటి విషయాల్లో ప్రతి మండల పనితీరును ఇకపై క్షణ్ణంగా సమీక్షస్తానని కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్లను సమర్థంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇకపై ప్రతినెలా రెవెన్యూ కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని తెలిపారు. ఫైళ్ళు అన్నీ ఆన్లైన్ లోనే తనకు పంపించాలన్నారు. తహసిల్దార్లు అందరూ టూర్ డైరీ రిపోర్టులు తనకు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. విస్తృతంగా ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని వారికి దిశానిర్దేశం చేశారు. మండల స్థాయి అధికారుల పనితీరును డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, సబ్ కలెక్టర్ నిరంతరం గమనిస్తూ ఉండాలని కలెక్టర్ చెప్పారు. 22(ఏ) భూముల జాబితాలో చేర్పులు, తొలగింపుల కోసం ప్రభుత్వం నిర్దేశించిన నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. సబ్ డివిజన్ చేయటం, రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పాటించాల్సిన ప్రక్రియపై ఈ కార్యక్రమంలో అధికారులకు అవగాహన కల్పించారు. జనవరి 11వ తేదీలోపు పట్టాదారు పాస్ పుస్తకాలన్నీ పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కాన్ఫరెన్స్లో డిఆర్ఓ బి.చినఓబులేసు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, ఒంగోలు, అద్దంకి ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, మార్కాపురం ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు, సబ్ రిజిస్ట్రారులు, తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దారులు, మండల సర్వేయర్లు, దేవదాయ శాఖ ఈవోలు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణానికి స్థల పరిశీలన



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 09:**
బాపట్ల నగరంలో ప్రజల సౌకర్యార్థం పెట్రోల్ బంక్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ స్థల పరిశీలన చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. శుక్రవారం, బాపట్ల నగరంలోని పాత బస్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ వద్ద సర్వే నెంబర్ 636 లో గల 12.5 సెంట్లు ఖాళీ స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఖాళీ స్థల ప్రాంతంను మ్యాప్ ద్వారా నగర సర్వేయర్ కలెక్టర్ కు వివరించారు. గతంలో ఈ ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఉండేదని, ఆ పెట్రోల్ బంక్ రోడ్డు విస్తీర్ణలో తీసివేయడమైనదని, పెట్రోల్ బంక్ నిర్వాహకులకు ఇచ్చిన స్థల లీజుకాల పరిమితి కూడా పూర్తి అయిందని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కు వివరించారు. పెట్రోల్ బంక్ నిర్వహణకు సంబంధించి అన్ని పరిమితులు, అనుమతుల గురించి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆరా తీశారు. పెట్రోల్ బంక్ నిర్మాణానికి సంబంధించి ఆయా కంపెనీల నుండి అనుమతులు వచ్చాయని, పెట్రోల్ బంక్ కు స్థల కేటాయింపు కు అనుమతి కొరకు ప్రతిపాదనలు కలెక్టర్ కార్యాలయమునకు అందజేయడమైనదని, అనుమతి రావాల్సి ఉన్నదని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ కు తెలిపారు. పెట్రోల్ బంక్ ఏర్పాటుకు నిర్దేశించిన స్థలం, ఎన్సీబీ కళ్యాణ మండప ప్రాంతం, ఆ పక్కనే ఉన్న ఖాళీ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి వాటికి సంబంధించిన మ్యాప్ ను తయారుచేసి అందజేయవలసిందిగా ఆయన అధికారులకు సూచించారు. ఈ విషయమై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. బాపట్ల నగరంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, భవనాల వివరాల నివేదికను తయారుచేసి అందజేయాలని ఆయన బాపట్ల తహసిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల తాహాసిల్దార్ సలీమా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల నగర సర్వేయర్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ అథ్లెటిక్స్‌లో రాణించిన ప్రదీప్



**రాయల్ జర్నలిజం (చీరాల), జనవరి 09:**
వేటపాలెం మండలంలోని పందిళ్ళపల్లికి చెందిన మారథాన్ క్రీడాకారుడు రాయిడి ప్రదీప్ మాస్టర్ అథ్లెటిక్స్‌లో రాణించి పతకాలు సాధించారు. ఈనెల 6, 7 తెదీల్లో హైదరాబాదులోని గచ్చిబౌళిలో ఆల్ ఇండియా మాస్టర్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నేషనల్ మీట్ నిర్వహించగా ప్రదీప్ 35 ప్లస్ విభాగంలో 200 మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం, 100 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టరేట్‌లో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో జిల్లా తరుపున పాల్గొన్న క్రీడాకారులను కలెక్టర్ వినోద్ కుమార్ సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా సెక్రటరీ బడే శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లా నుంచి 9 మంది క్రీడాకారులు థయిలాండ్‌లో జరగనున్న వరల్డ్ మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనారని, వారిలో రాయిడి ప్రదీప్ ఉన్నాడని తెలిపారు. ఈ సందర్భంగా పందిళ్ళపల్లి గ్రామ పెద్దలు, ప్రజలు, స్నేహితులు ప్రదీప్‌కు శుక్రవారం అభినందనలు తెలియజేశారు.

# పదవ తరగతిలో మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యం: ఎస్టీయు

**రాయల్ జర్నలిజం (కర్లపాలెం), జనవరి 09:**
పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థిని విద్యార్థులు మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యంగా ఎస్ టి యు రూపొందించిన ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ ను కర్లపాలెం మండలం గణపవరం, చింతయపాలెం ఉన్నత పాఠశాలలో దాతలు వై గుడేరంకయ్య, పి వెంకట్రావు, బి నాగరాజు,పి పరిశుద్ధ రావు,ఓ శ్రీనివాసరావు,బి వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారముతో పిల్లలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువులో ముందు ఉండాలన్న సంకల్పంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే బ్లూ ప్రింట్ ఆధారంగా 100 కు 100% మార్కుల సాధనే లక్ష్యంగా రూపొందించిన ఈ స్టడీ మెటీరియల్ విద్యార్థులకు మంచి ఉపయోగకరమైనదని అన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావు గణపవరం లో ఎస్.వేణుమాధవ్ చింతయపాలెంలో బుల్లెట్ కి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.యు. బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ ఎన్ బి సుభాని, జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగరాజు, కర్లపాలెం మండల అధ్యక్ష, కార్యదర్శిలు వై. గుడేరంవెంకయ్య, ఓ.శ్రీనివాసరావు, ఆర్థికకార్యదర్శి బి.సుబ్బారావు, సీనియర్ నాయకులు పి.వెంకటరావు, పి.పరిశుద్ధ రావు, పి.



రామారావు, ఎన్. శ్రీనివాసరావు, శేషుబాబు, రత్న రమేష్ బాబు,రామ్ చంద్, కోదండరాం, ఏడుకొండలు, చెంచు రామారావు, శ్రీనివాసరాజు, మస్తానమ్మ,సంధ్యా దేవి, సురేంద్ర, శ్రీహరి, విజయరాజు, అర్జున్ రావు, లక్ష్మ తిరుపతమ్మ, పద్మా, నాగరాజు, పుష్పవేందర్ రెడ్డి ,తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# క్షతగాత్రుడికి స్నేహితుల చేయూత



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 09: కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ఏర్పాటు చేసింది ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అని ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి అన్నారు.అనారోగ్యంతో బాధపడుతూ కాలుకు దెబ్బ తగిలి పెద్ద గాయంగా మారి వైద్యశాలలో చికిత్స పొందేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాపట్ల మండలం వైయస్సార్ నగర్ కు చెందిన మర్రి ముసలారెడ్డికి వైద్య చికిత్స నిమిత్తం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివకుమార్ మాట్లాడుతూ ఇబ్బందులలో ఉన్న పేదవారిని ఆదుకోవడం కోసం స్నేహితులందరం కలిసికట్టుగా సమస్త ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న పేదలను ఆదుకుంటున్నామన్నారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నామని రానున్న రోజులలో మరింతగా సేవలు పెంచి కష్టాల్లో ఉన్న పేదలకు ఫ్రెండ్స్ సహాయ సహకారాలతో సేవలు చేస్తామని సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరాలశెట్టి నాగరాజు,మచ్చ కృష్ణారెడ్డి,చినిమిల్లి వెంకట్,కొత్త మల్లికార్జునరావు,తదితరులు పాల్గొన్నారు.

# కట్టవాద గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు పూర్వ విద్యార్థుల సహకారం

రాయల్ జర్నలిజం (కర్లపాలెం), జనవరి 09 కర్లపాలెం మండలం కట్టవాద గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు తమ మాతృ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించారు. ఈ సందర్భంగా పాఠశాలకు ఒక బీరువా, కుర్చీ--టేబుల్‌ను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యాల్లావుల మురళి కి అందజేశారు. సర్పంచి నక్కల శేషాద్రి టేబుల్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయ శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని పూర్వ విద్యార్థుల చేతుల మీదగా పాఠశాలకు ఫర్నిచర్‌ను అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పేరలి ఉదయ్ కుమారి, సలగల లావణ్య, కాగిత నాగేశ్వరరావు, మార్పు జోసఫ్, యారం అనీల్ కుమారి, యారం పృథ్వీరాజ్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల సేవా భావనకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# దేవాదాయ భూములను పరిరక్షించాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 09:
దేవదాయశాఖ భూములను పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. దేవాదాయశాఖ భూముల పరిరక్షణ జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. దేవాదాయ భూముల దస్త్రాలన్ని పకడ్బందీగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. కొన్ని మండలాలలోని దేవాలయాలు, సత్రాలకు సర్వే నెంబర్లు లేనందున ప్రత్యేక ఖాతాలను దాఖలు చేయాలన్నారు. సిసిఎల్‌ఏ జారీచేసిన నిబంధనలు అనుసరించి ఖాతాలు తెరవాలన్నారు. దేవాదాయ శాఖ భూములు సంరక్షణ బాధ్యత దేవాదాయ, రెవిన్యూ శాఖల అధికారులదేనన్నారు. గ్రామాలలోని కొన్ని భూముల సమస్యలు కోర్టు పరిధిలో ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసుల విషయాలపై రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు సమన్వయంతో దస్త్రాలు పరిశీలించి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఇంచార్జ్ ఏడి అల్తాఫ్, దేవదాయ శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 09:
రాజముద్రతో రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు, మండల తహసిల్దార్లతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాలను ఈనెల 12వ తేదీలోగా లబ్ధిదారులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంపిణీ కార్యక్రమంలో ఈకెవైసీ ప్రక్రియ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఇంకొల్లు మండలంలో ఎనిమిది శాతం, వేటపాలెం మండలం కడవకుదురు గ్రామంలో 7.96 శాతం ఉండడంపై అరా తీశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యల మేరకు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. పాసు పుస్తకాలాన్ని సిద్ధంగా ఉన్నప్పటికీ జాప్యం జరగడం ఏమిటని ప్రశ్నించారు. 30 గ్రామాలలో నాలుగో విడత రీ సర్వేలో జరుగుతున్నాయన్నారు. క్షత్రస్థాయిలో పరిశీలించిన తదుపరి రీ సర్వే నిక్కచ్చిగా ఉండాలన్నారు. రీ సర్వే జాగ్రత్తగా చేస్తేనే భూ సమస్యలన్ని పరిష్కారమవుతాయని, ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. భూ సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం సమర్థంగా నిర్వహిస్తుందన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలను సుమోటోగా విచారించి సంబంధిత వెబ్ సైట్ లో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. సాధారణంగా వచ్చే అర్జీలను నిశితంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ కుల ధ్రువీకరణ పత్రాల విచారణ వేగంగా పూర్తి చేయాలన్నారు. అర్జీలు పెండింగ్ లో లేకుండా చూడాలన్నారు. క్షత్ర స్థాయిలో సమస్యలు వస్తే వెంటనే స్పష్టమైన నివేదిక ఇవ్వాలన్నారు. నీటి తీరువా పన్నులు లక్ష్యం మేరకు వసూలు చేయాలన్నారు. పన్నుల వసూలులో జాప్యం ఉండరాదన్నారు. ఇంటి నివేశన స్థలాలు, గృహ నిర్మాణాల కొరకు నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అధికారులు నిబద్ధతతో పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు గ్లోరియా, రామలక్ష్మ, లావణ్య, సర్వే ల్యాండ్ ఏడి అల్తాఫ్, ఇ డిఎం కుమార్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

# తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 09:భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అయితే తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ పేర్కొన్నారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఫాతిమా షేక్ 195 వ జయంతి వేడుకల సభకు నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. మహిళా విద్య కోసం అభ్యుదయం కోసం జ్యోతిరావు పూలే , సావిత్రిబాయి పూలే దంపతులతో పాటు ఫాతిమా కూడా ఎనలేని కృషి చేశారని అన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ నాటి సమాజం మహిళా విద్యను వ్యతిరేకిస్తూ పూలే దంపతులను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. అటువంటి పరిస్థితుల్లో షేక్ ఉస్మాన్ పాఠశాల నిర్వహణ కోసం తన ఇంటిని అప్పగించడమే కాక తమ సోదరి షేక్ ఫాతిమాను కూడా పూలే దంపతులకు సహాయకారిగా నియమించారన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మరియు ఫాతిమా షేక్ ఇరువురు అమెరికన్ మిషనరీ వాళ్ళు స్థాపించిన సింథియా ఫర్రీరా ఉపాధ్యాయ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొంది తొలి భారతీయ ఉపాధ్యాయినిలుగా చరిత్రలో నిలిచారన్నారు. సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మరియు ఫాతిమా ఇరువురు మహిళా విద్య కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ సభలో ఎం జాకబ్ కీర్తి వెంకయ్య కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి కే కాళిదాసు తదితరులు ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

## టోల్ వసూలుపై కీలక అప్డేట్.. ఇక నో వెయిటింగ్.. దూసుకెళ్లిపోవచ్చు



హైదరాబాద్: సంక్రాంతి ప్రయాణాల రద్దీని దృష్టిలో పెట్టుకుని.. టోల్ ప్లాజాల వద్ద రద్దీని తగ్గించేందుకు చీనాా× సరికొత్త విధానాన్ని అమలు చేయబోతుంది. దీనిలో భాగంగా పంతంగి టోల్ ప్లాజా వద్ద నిర్వహించిన శాటిలైట్ ద్వారా ఆటోమేటిక్ టోల్ వసూలు ట్రయల్ రన్ విజయవంతమైంది. ఫాస్టాగ్‌తో పాటు నంబర్ ప్లేట్‌ను గుర్తించి టోల్ కట్ చేసే ఈ విధానం ప్రయాణికులకు సమయం ఆదా చేస్తుందని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే.. టోల్ మినహాయింపు అభ్యర్థనకు కేంద్రం నో చెప్పింది.సంక్రాంతి ప్రయాణాలు ప్రారంభమయ్యాయి. జనవరి 10 నుంచి పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. శనివారం నుంచి ప్రయాణాలు పుంజుకుంటాయి. ఆది, సోమవారాల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవే మీద విపరీతమైన రద్దీ ఉంటుంది. ఈ క్రమంలో పంతంగి ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. టోల్ ఛార్జ్ చెల్లించడానికి గంటల తరబడి క్యూలో ఎదురు చూడాల్సి వస్తుంది. అయితే ఈ ఇబ్బందిని తొలిగించడానికి నేషనల్ హైవే అథరిటీ ఆఫ్ ఇండియా (చీనాా×) ఈసారి కొత్త విధానాలను అమలు చేయడానికి సిద్ధం అయింది.ఈసారి శాటిలైట్ ద్వారా ఆటోమేటిక్‌గా టోల్ వసూలు చేసేందుకు ఎన్‌హెచ్ఏఐ రెడీ అవుతుంది. ఈ క్రమంలో ముందుగా.. యాదాద్రి జిల్లా పంతంగి టోల్ ప్లాజా వద్ద గురువారం సాయంత్రం ట్రయల్ రన్ నిర్వహించారు. ఫాస్టాగ్‌తో పాటు, వాహనం నంబర్‌ను కెమెరా గుర్తించి.. సెన్సార్ ద్వారా టోల్ వసూలు చేసే ప్రక్రియను పరీక్షించారు. పంతంగి టోల్ ప్లాజాలో మొత్తం 16 టోల్ బూత్‌లు ఉన్నాయి. ఈ క్రమంలో విజయవాడ వైపు వెళ్లే 8 బూత్‌లలో గురువారం సాయంత్రం అరగంట చొప్పున ట్రయల్ రన్ నిర్వహించారు.ఈ ట్రయల్‌లో.. కెమెరాలు.. వాహనాల నంబర్ ప్లేట్లను సరిగ్గా గుర్తిస్తున్నాయా.. సెన్సార్ల ద్వారా టోల్ డబ్బులు సరిగానే కట్ అవుతున్నాయా.. లేదా, ఏవైనా వాహనాలు టోల్ చెల్లించకుండానే వెళ్లిపోతున్నాయా అనే అంశాలను ఈ ట్రయల్ సందర్భంగా పరిశీలించారు. ఈ క్రమంలో కొన్ని వాహనాలకు టోల్ కట్ అవ్వడం లేదని అధికారులు గమనించారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి చీనాా×, టోల్ ప్లాజా అధికారులు ప్రయత్నిస్తున్నారు.సంక్రాంతి సందర్భంగా ఈ టోల్ ప్లాజా వద్ద విపరీతమైన రద్దీ ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని.. విజయవాడ మార్గంలో మరో 2 టోల్ బూత్‌లను కూడా తెరిచే అవకాశం ఉందంటున్నారు అధికారులు. అయితే ఈ టోల్ బూత్‌లలో శాటిలైట్ ద్వారా కాకుండా.. హ్యాండ్‌గన్‌తో ఫాస్టాగ్‌లను స్కాన్ చేసి టోల్ వసూలు చేస్తారు. ఈ పద్ధతిని కూడా ట్రయల్ రన్‌లో భాగంగా పరీక్షించారు. హైదరాబాద్-విజయవాడ హైవేపై పంతంగి టోల్ ప్లాజా వద్ద మాత్రమే ఈ కొత్త విధానాన్ని అమలు చేయనున్నారు. వాహనం ఫాస్టాగ్‌ను సెన్సార్ కేవలం మూడు సెకన్లలోనే స్కాన్ చేస్తుంది.ఇదిలా ఉంటే.. సంక్రాంతి పండుగ వేళ.. హైదరాబాద్-విజయవాడ హైవేపై టోల్ ఫీజు రద్దు చేయాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ కేంద్రానికి లేఖ రాసింది. జనవరి 9 నుంచి 18 వరకు 10 రోజుల పాటు ఈ రోడ్డుపై వెళ్లే వాహనాలకు టోల్ మినహాయింపు ఇవ్వాలని కోరింది. రాష్ట్ర అభ్యర్థనపై స్పందించిన కేంద్రం.. ఈ మార్గంలో ఉచిత టోల్ ఇవ్వలేమని రాష్ట్రానికి మౌఖికంగానే తెలియజేసినట్లు సమాచారం.

## మూడు జిల్లాలుగా మెగా హైదరాబాద్..




హైదరాబాద్: తెలంగాణలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ మళ్ళీ తెరపైకి వచ్చింది. మెగా హైదరాబాద్‌ను మూడు జిల్లాలుగా విభజించే ప్రతిపాదనపై కసరత్తు జరుగుతోంది. పరిపాలన సౌలభ్యం, మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ మార్పులు ప్రతిపాదిస్తున్నారు. అయితే, జనగణన నేపథ్యంలో సరిహద్దుల మార్పుపై అధికారులు కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం అంటున్న అధికారులు.. త్వరలోనే దీనిపై సర్కార్‌కి నివేదిక ఇవ్వనున్నారు.తెలంగాణలో మరోసారి జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం తెర మీదకు వచ్చింది. గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా ఉందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ లోపాలను సరిదిద్దేందుకు తమ ప్రభుత్వం సమగ్ర పునర్వ్యవస్థీకరణ చేపడతామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కొత్త అంశం తెర మీదకు వచ్చింది. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా మెగా హైదరాబాద్‌ను 3 జిల్లాలుగా విభజించబోతున్నారని సమాచారం.తెలంగాణలో జిల్లాల పునర్విభజన, సరిహద్దుల మార్పుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా అధికారులతో చర్చించారు. దీనిలో భాగంగా.. మెగా హైదరాబాద్‌ను మూడు కొత్త జిల్లాలుగా ఏర్పాటు చేసే ప్రతిపాదనపై కసరత్తు జరుగుతోందని సమాచారం. జిల్లాల విభజనకు సంబంధించి.. భౌగోళిక దూరాలు, ప్రజల వినతులను పరిగణనలోకి తీసుకుని సమగ్ర నివేదిక రూపొందిస్తున్నారు. అయితే, కేంద్రం చేపట్టబోయే జనగణన (జవఅంబం) కోసం డిసెంబర్ 31నే సరిహద్దులు ఖరారు చేశారు.ఈ క్రమంలో ఇప్పుడు జిల్లాల సరిహద్దులు మార్పులు చేయడం.. కొత్త వాటిని ఏర్పాటు చేయడం వల్ల సమస్యలు తలెత్తవచ్చని.. అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ మార్పుల వల్ల తలెత్తే సమస్యలను అధికారులు ప్రభుత్వ దృష్టికి తెచ్చారని సమాచారం.ఇటీవల శివారు ప్రాంతాలను విలీనం చేయడంతో హైదరాబాద్ మహానగరం మరింత విస్తరించింది. ఈ క్రమంలో పరిపాలన సౌలభ్యం కోసం ఇక్కడి జిల్లాల స్వరూపాన్ని పూర్తిగా మార్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రస్తుతం ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో భౌగోళిక అసమానతలు ఉన్నాయి. హైదరాబాద్ జిల్లా చిన్నదిగా ఉండగా, మిగిలిన రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు చాలా విశాలంగా ఉన్నాయి. దీనికి తోడు.. ఇటీవల ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపల ఉన్న మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడంతో, జీహెచ్ఎంసీ ఇప్పుడు 'మెగా హైదరాబాద్ణగా మారింది.ఈ నేపథ్యంలో ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని కలుపుకొని.. మొత్తం మెగా హైదరాబాద్‌ను 3 సమాన స్థాయి జిల్లాలుగా విభజించాలనే ప్రతిపాదన వచ్చింది. ఈ మార్పుల వల్ల ట్రాఫిక్ నిర్వహణ, శాంతి భద్రతలు, మున్సిపల్ సేవలను మెరుగ్గా అందించవచ్చని అధికారులు భావిస్తున్నారు. దీనిపై సమగ్ర అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఇప్పటికే, కేంద్రం చేపట్టబోయే జనగణన కోసం జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులను అధికారులు డిసెంబర్ 31నే ఖరారు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు జిల్లాల సరిహద్దులు మార్చడం లేదా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల సమస్యలు తలెత్తవచ్చని అధికారులు ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ అంశాలపై ప్రభుత్వం లోతుగా పరిశీలిస్తోంది. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకోనుంది.

# ఏకీకృత కుటుంబ సర్వే తో ప్రజలకు ఎంతో మేలు



**రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 09:**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే వలన పేదలకు ఎంతో మేలు జరుగుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షమ పథకాలను అర్హులైన పేదలకు సక్రమంగా అందించాలనే లక్ష్యంతో జరుగుతున్న ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు ఇవ్వడం జరుగుతుందని స్వర్ణ గ్రామ ఉద్యోగులు సర్వేను వేగవంతం గా,పారదర్శకంగా నిర్వహించాలని బాపట్ల మండలం స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపిడివో పల్నాటి శ్రీరాములు చెప్పారు.శుక్రవారం జమ్ముల పాలెం, నరసాయపాలెం స్వర్ణ గ్రామ సిబ్బంది తో శ్రీరాములు సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం సిబ్బంది తో కలిసి గ్రామస్థులకు కుటుంబ సర్వే ప్రయోజనాలు, మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన కల్పించారు.డిప్యూటీ ఎంపిడివో తో పాటు చెరువు జమ్ముల పాలెం, నరసాయపాలెం పంచాయతీ కార్యదర్శులు చిరంజీవి, దొరబాబు పాల్గొన్నారు.

## టీటీడీ ఉద్యోగులకు శుభవార్త.. వారందరికి ప్రమోషన్లు.. కొత్తగా పోస్టుల భర్తీ, అర్హతలివే

అమరావతి :టీటీడీలో ఉద్యోగాల భర్తీకి ఎట్టకేలకు లైన్ క్లియర్ అయ్యింది. పాలకమండలి కీలక నిర్ణయాలతో నియామకాలు, సర్వీసు నిబంధనలు, ఉద్యోగోన్నతులకు మార్గం సుగమం అయ్యింది. గోశాలలో కొత్త ఉద్యోగాలు, వైద్య విభాగంలో ప్రమోషన్లు, తాళ్లపాక కైంకర్యపరుడు, మణ్యం దార్ పోస్టులకు కొత్త నిబంధనలు, బర్డ్ ఆసుపత్రి, ఆయుర్వేద ఫార్మసీలో అర్హతల సవరణలు వంటి అనేక మార్పులకు ఆమోదం లభించింది. పోస్టులు, ప్రమోషన్లకు సంబధించిన వివరాలు ఇలా ఉన్నాయి.టీటీడీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉద్యోగాల భర్తీకి లైన్ క్లియర్ అయ్యింది. ప్రధానంగా ఉద్యోగ నియామకాలు, సర్వీసు నిబంధనల సవరణలు, ఉద్యోగోన్నతులకు మోక్షం లభించింది. డిసెంబర్ 16న జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశంలో బర్డ్ ఆసుపత్రి, ఎస్వీ గోశాల, వైద్యవిభాగం, ఆలయ కైంకర్యాల విధుల్లో కీలక మార్పులు చేస్తూ పలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ ప్రతిపాదనలకు తుది ఆమోదం కోసం ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వం నుంచి అనుమతి లభించిన తర్వాత ఈ మార్పులు అమలులోకి వస్తాయి.టీటీడీ ఎస్వీ గోసంరక్షణ శాలలో 12 కొత్త ఉద్యోగాలను మంజూరు చేసింది. ఈ నిర్ణయం వల్ల ఏటా రూ.1.05 కోట్ల అదనపు భారం పడుతుందని, అయితే ఈ ఖర్చును టీటీడీనే భరిస్తుందని స్పష్టం చేశారు. ఈ కొత్త పోస్టులకు పాలిటెక్నిక్ (అనిమల్ హస్బెండరీ) లేదా తత్సమాన అర్హతతో పాటు వెటర్నరీ అసిస్టెంట్‌గా 5 ఏళ్ల అనుభవం తప్పనిసరి. బోర్డు ఆమోదించిన ఈ కొత్త పోస్టులలో అసిస్టెంట్ డైరెక్టర్(2), గోశాల మేనేజర్(2), డైరీ సూపర్ వైజర్(6), డైరీ అసిస్టెంట్(2) చొప్పున మొత్తం 12 ఖాళీలు ఉన్నాయి. ఈ నియామకాలకు అవసరమైన అర్హతలు, అనుభవం గురించి బోర్డు వివరంగా తెలియజేసింది. పశుపోషణలో డిప్లొమా లేదా దానికి సమానమైన విద్యార్హతతో పాటు, పశువైద్య సహాయకుడిగా కనీసం ఐదేళ్ల అనుభవం ఉన్నవారు ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ కొత్త ఉద్యోగాల కల్పనతో గోశాల నిర్వహణ మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు.టీటీడీ వైద్య విభాగంలో 30 ఏళ్లుగా ఒకే హోదాలో పనిచేస్తున్న సిబ్బందికి ప్రమోషన్లు దక్కనున్నాయి. ప్రమోషన్లు లేక నిలిచిపోయిన పలు పోస్టులను ఉన్నత స్థాయికి పెంచుతూ (అప్‌గ్రేడ్) టీటీడీ నిర్ణయం తీసుకుంది. ఎంఆర్ఐ, డిజిటల్ మమోగ్రఫీ వంటి అధునాతన పరికరాలను చూసుకునే 'రేడియోగ్రాఫర్' పోస్టును 'చీఫ్ రేడియోగ్రాఫర్'గా మార్చారు. దీనితో పాటు, ఫిజియోథెరపిస్ట్ పోస్టును కూడా ఉన్నత స్థాయికి పెంచారు. ఈ మార్పుల వల్ల ఆయా విభాగాల్లో పనిచేస్తున్న



సిబ్బందికి పదోన్నతులు లభించనున్నాయి.తాళ్లపాక కైంకర్యపరుడు, మణ్యం దార్ పోస్టుల నియామకానికి సంబంధించిన కొత్త నిబంధనలను బోర్డు ఖరారు చేసింది. ఈ నియామకాల్లో తమకు వంశపారంపర్య హక్కు కల్పించాలని కోరుతూ కొన్ని కుటుంబాలు చేసిన విజ్ఞప్తులను బోర్డు తోసిపుచ్చింది. 1987 నాటి చట్టం ప్రకారం ఈ రకమైన అభ్యంతరాలు చెల్లుబాటు కాదని బోర్డు స్పష్టం చేసింది. తాళ్లపాక కైంకర్యపరుడు పోస్టుకు దరఖాస్తు చేసుకునేవారు తాళ్లపాక సంకీర్తనల్లో మంచి ప్రావీణ్యం కలిగి ఉండాలి. దీనికి సంబంధించిన సర్టిఫికెట్ కూడా తప్పనిసరి. అలాగే, వారి వయసు 40 ఏళ్లు మించకూడదు.మణ్యం దార్ పోస్టుకు అర్హతలు కొంచెం భిన్నంగా ఉన్నాయి. ఈ పోస్టుకు దరఖాస్తు చేసేవారు కనీసం 8వ తరగతి పాసై ఉండాలి. అంతేకాకుండా, వారు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారై ఉండాలి. బర్డ్ ఆసుపత్రిలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ పోస్టుకు అర్హతలను మార్చారు. ఆర్థోపెడిక్స్ లేదా అనస్థీషియాలో పీజీ డిగ్రీ లేదా డిప్లొమా ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీలో ప్రొడక్షన్ సూపర్‌వైజర్ పోస్టుకు కూడా అర్హతలను సవరించారు. బీఏఎంఎస్ లేదా బి.ఫార్మసీ (ఆయుర్వేద) డిగ్రీతో పాటు రెండేళ్ల అనుభవం తప్పనిసరి చేశారు.

## ఏపీలో ఆ ప్రభుత్వ అధికారులందరికి షాక్.. ఆ తీర్పును కొట్టేస్తూ సుప్రీం కోర్టు సంచలనం




అమరావతి :అవినీతి కేసుల్లో ప్రభుత్వ అధికారులకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కొట్టివేసింది. ఇకపై ఇలాంటి కేసుల్లో హైకోర్టు పిటిషన్లు స్వీకరించరాదని ఆదేశించింది. ఆరు నెలల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, కఠిన చర్యలు వద్దని సూచించింది. ఈ తీర్పుతో అధికారుల గుండెల్లో రైళు పరిగెడుతున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ అధికారులకు సుప్రీం కోర్టు షాకిచ్చింది. ఏసీబీ అవినీతి కేసుల్లో దర్యాప్తు చేసేందుకు అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు ఇచ్చింది. ఏపీ హైకోర్టు గత ఏడాది ఆగస్టు 1న 13 మంది అధికారులపై ఏసీబీ సీఐయూ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసింది. అయితే సుప్రీంకోర్టు ఈ తీర్పును గురువారం కొట్టివేసింది. ఇకపై ఇలాంటి ఎఫ్ఐఆర్‌లను, దర్యాప్తులను సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టు పిటిషన్లను స్వీకరించరాదని ఆదేశించింది. ఆరు నెలల్లోపు దర్యాప్తు పూర్తి చేసి, తుది నివేదిక దాఖలు చేయాలని, అరెస్టు వంటి కఠిన చర్యలు తీసుకోరాదని సుప్రీంకోర్టు నిర్దేశించింది. ఈ కేసులో ప్రతివాదులందరిపై ఏసీబీ దర్యాప్తు యథవిధిగా కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దర్యాప్తును వేగంగా పూర్తి చేయడానికి ప్రతివాదులంతా సహకరించాలని సూచించింది. ఈ మేరకు జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ సతీష్‌చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం కీలక తీర్పు వెల్లడించింది.2003లో ఉమ్మడి రాష్ట్రంలో అవినీతి కేసుల దర్యాప్తు కోసం హైదరాబాద్‌లో ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్‌ను పోలీస్‌స్టేషన్‌గా ప్రకటించారు. రాష్ట్ర విభజన తర్వాత, 2016 అక్టోబర్ 17న ఏసీబీ డీజీ కార్యాలయాన్ని విజయవాడకు మార్చారు. అప్పటి నుంచి అక్కడే ఏసీబీ కేసుల విచారణ పోలీస్‌స్టేషన్‌గా కొనసాగింది. 2020 వరకు ఈ యూనిట్ 13 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసింది. వీటిలో 12 కేసుల్లో దర్యాప్తు పూర్తవగా, ఒక కేసులో ఛార్జిషీట్ కూడా దాఖలు చేశారు. ఈ క్రమంలో 2020 నుంచి 2023 మధ్య కాలంలో హైకోర్టును ఈ కేసుల్లోని నిందితులు ఆశ్రయించారు. నిబంధనల ప్రకారం విజయవాడ ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ జాయింట్ డైరెక్టర్ కార్యాలయాన్ని పోలీస్‌స్టేషన్‌గా అధికారికంగా నోటిఫై చేయలేదని వారు వాదించారు. అందువల్ల, తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని కోరారు.ఏపీ ప్రభుత్వం 2022 సెప్టెంబర్ 14న ఒక జీవో జారీ చేసింది. అప్పటికే కేసు నడుస్తుండగానే కార్యాలయాన్ని రాష్ట్రం మొత్తానికి ఏసీబీ పోలీస్‌స్టేషన్‌గా మార్చారు. అయితే, ఈ మార్పు జరిగిన సమయానికి, ఏసీబీకి రాష్ట్రంలో నమోదైన కేసులపై దర్యాప్తు చేసే అధికారం లేదని నిందితులు వాదించారు. 2016 అక్టోబర్ 17 తర్వాత నమోదైన ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని నిందితులు కోర్టును అభ్యర్థించారు. దీనిపై స్పందించిన హైకోర్టు, 13 ఎఫ్ఐఆర్‌లను కొట్టివేస్తూ గత ఏడాది ఆగస్టులో తీర్పు వెలువరించింది. హైకోర్టు తీర్పును ఏసీబీ (రాయలసీమ) జాయింట్ డైరెక్టర్ అంగీకరించలేదు.సెప్టెంబర్ 12న సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ (స్పెషల్ లీవ్ పిటిషన్ - ప్రత్యేక అనుమతి పిటిషన్) దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో హైకోర్టు తీర్పును సవాల్ చేశారు. హైకోర్టు తీర్పు వల్ల అవినీతి నిరోధక చట్టం కింద నమోదైన కొన్ని ఎఫ్ఐఆర్‌లు వేయడంతో కొన్ని కేసుల దర్యాప్తు అక్కడితోనే ఆగిపోయింది. మరికొన్ని కేసుల్లో క్రిమినల్ విచారణలు కూడా పూర్తిగా రద్దు అయ్యాయి. ఈ క్రమంలో ఏసీబీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. తాజాగా ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇప్పటికే దాఖలైన ఛార్జిషీట్లను, భవిష్యత్తులో దాఖలు చేయబోయే వాటిని, అలాగే దర్యాప్తు తర్వాత వచ్చే ఇతర అంశాలను కూడా ప్రతివాదులు సవాల్ చేసే అవకాశం కల్పించింది.

# స్పీడ్ బ్రేకర్లను ఎత్తుకెళ్లిన దొంగలు! ఇదెక్కడి మస్ రా మామ



అమరావతి :దొంగలు రోజురోజుకు విచిత్రంగా మారిపోతున్నారు. ఇంట్లో చోరీలు, వాహనాలను తస్కరించడం, ఏటీఎంను కొల్లగొట్టడం వరకు సాధారణంగా మనం రోజూ వింటున్నవే. అయితే కొందరు జంతువుల్ని, పూల మొక్కల్ని కూడా లేపేస్తుంటారు. ఇక పార్కుల్లో బెంచులు, పోస్ట్ బాక్స్ లు ఇలా ప్రభుత్వ ఆస్తులకైతే రక్షణ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అయితే ఇప్పుడు జరిగిన ఓ దొంగతనం వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది. పోలీసులు కూడా ఊహించని ఆ దొంగతనం.. అందరి చేత "ఇదేందిరయ్యా ఇది.. ఇది నేను చూడ్లా" అనేలా చేస్తుంది.రోడ్లపై వేగంగా వెళ్లే వాహనాలను కంట్రోల్ చేయడానికి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తారు. ఇవి సిమెంట్ రోడ్డు, తార్ రోడ్డుపై ఒక్కో చోటు ఒక్కో లా ఉంటాయి. నేషనల్ హైవే రూల్స్ ప్రకారం హైవేపై స్పీడ్ బ్రేకర్స్ ఉండకూడదు కాబట్టి స్పీడ్ కంట్రోల్ కోసం తాత్కాలికంగా ఎల్లో అండ్ కలర్లో ఉండే ఒక టైప్ ప్లాస్టిక్ వస్తువును ఉపయోగిస్తారు. వీటితో పాటుగానే కొన్ని చోట్ల రోడ్లపైనే లైట్లు కూడా ఏర్పాటు చేస్తారు. ఇవి రాత్రి వేళల్లో బాగా ఉపయోగపడతాయి.అయితే ఇప్పుడు తాజాగా జరిగిన దొంగతనం ఈ స్పీడ్ బ్రేకర్లే.. మీరు చదివింది నిజమే.. స్పీడ్ బ్రేకర్స్ కూడా వదలకుండా దొంగలించేశారు. మధ్యప్రదేశ్‌లోని విదిషా జిల్లాలో జరిగింది ఈ విచిత్రమైన చోరీ. నగర రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ సుమారు రూ. 8 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకఅబశ్రీశ్రీర్‌లను దొంగలు రాత్రికి రాత్రే ఎత్తుకెళ్లారు.విదిషా నగరంలోని మెయిన్ రోడ్, దుర్గా నగర్ కూడలి, జిల్లా కోర్టు, వివేకానంద చౌక్ వంటి రద్దీ ప్రాంతాల నుంచి ఈ స్పీడ్ బ్రేకర్లు రాత్రికి రాత్రే అదృశ్యమయ్యాయి. నిత్యం రద్దీ, పోలీసు గస్తీ, భద్రతా ఏర్పాట్లు ఉన్నప్పటికీ, దొంగలు ఎవరికీ తెలియకుండా వీటిని తీసుకెళ్లడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో పాటుగానే స్పీడ్ బ్రేకర్లు దొంగలించి ఏం చేసుకుంటారనే ప్రశ్న కూడా ఉత్పన్నమైంది."మెయిన్ రోడ్ పై స్పీడ్ బ్రేకఅబశ్రీశ్రీర్‌లనే దొంగిలించగలిగితే, సామాన్య పౌరులకు ఇంకేం భద్రత ఉంటుంది?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పోలీస్ నిఘా వ్యవస్థలు, రాత్రి వేళల్లో గస్తీ, మున్సిపల్ అధికారుల పర్యవేక్షణపై ప్రజలు తీవ్ర సందేహాలు వ్యక్తం చేస్తున్నారు స్థానికులు. మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన అధికారి దుర్గేష్ ఠాకూర్ ఈ దొంగతనాన్ని ధృవీకరించారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, స్పీడ్ బ్రేకఅబశ్రీశ్రీర్‌లను ఎలా తొలగించి, అక్కడి నుంచి ఎక్కడికి రవాణా చేశారో తెలుసుకోవడానికి సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు.

# చంద్రబాబుపై లండన్ లో నిఘా ? షాకింగ్ రీజన్ ..!



అమరావతి :ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాజాగా ఓ బాంబు పేల్చారు. గతంలో తాను లండన్ వెళ్లినప్పుడు జరిగిన ఓ పరిణామాన్ని ఆయన బయటపెట్టారు. లండన్ మ్యూజియాన్ని తాను సందర్శించినప్పుడు ఆయనపై ఎలా నిఘాపెట్టారో చంద్రబాబు తాజాగా వివరించారు. విజయవాడలో నిర్వహించిన ఆవకాయ్ అమరావతి ఫెస్టివల్ లో పాల్గొన్న చంద్రబాబు చెప్పిన ఈ విషయం చర్చనీయాంశంగా మారుతోంది.సీఎం చంద్రబాబు గతేడాది లండన్ పర్యటనకు వెళ్లారు. ఏపీకి పెట్టుబడులు సాధించేందుకు అక్కడి పారిశ్రామికవేత్తలతో భేటీలు అయ్యారు. మధ్యలో లండన్ మ్యూజియానికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అక్కడే కోహినూర్ వజ్రం కూడా ఉంది. దీంతో అక్కడికి వచ్చే వారిపై ఎలాగో నిఘా ఉంటుంది. ఇదే క్రమంలో చంద్రబాబుపైనా నిఘా పెట్టారట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. ఆ కోహినూర్ వజ్రాన్ని తాను ఎక్కడ అడిగి తీసుకెళ్లిపోతాననే తనపై నిఘా పెట్టినట్లు చంద్రబాబు తెలిపారు.దీంతో లండన్ పర్యటనలో కోహినూర్ వజ్రం గురించి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. సీఐఐ సదస్సులో పాల్గొన్న ఆయన, లండన్ మ్యూజియం సందర్శనకు వెళ్దామనుకుంటే తనను అనుమతించలేదని, తాను వెళ్తే కోహినూర్ వజ్రం అడుగుతానని వారికి భయం అని సరదాగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా "తానే క్లీన్ కోహినూర్ డైమండు అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇంతకీ ఈ చర్చ ఎందుకు వచ్చిందంటే.. మన ఘనమైన వారసత్వ సంపదకు కోహినూర్ డైమండ్ ఓ చిహ్నమని చంద్రబాబు తెలిపారు. విజయవాడలో ఆవకాయ్ అమరావతి ఉత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా వీటి ప్రత్యేకతను వివరిస్తూ చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేసారు.

# తిరుమల మద్యం బాటిళ్ల వ్యవహారంలో ఎదురుదాడి

అమరావతి :తిరుమలలో మద్యం బాటిళ్ల వ్యవహారం టీటీడీ పాలకమండలి ఛైర్మన్ బీఆర్ నాయుడిపై తీవ్ర విమర్శలకు దారి తీసింది. దీనికి కారణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా, ఓ మీడియా ప్రతినిధి అరెస్ట్ అయిన తర్వాత పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. దీనిపై వైఎస్ఆర్సీపీ ఎదురుదాడికి దిగింది. బీఆర్ నాయుడుకు సవాల్ విసిరింది. సీసీటీవీకి సంబంధించిన పూర్తి ఫుటేజీని విడుదల చేయాలని డిమాండ్ చేసింది.మద్యం బాటిళ్లను తీసుకువచ్చి ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో హల్చల్ చేసిన వైసీపీ సోషల్ మీడియా, సాక్షి ప్రతినిధి అరెస్టయ్యాడని, తిరుమలలో భక్తుల మనోభావాలను గాయపరిచేలా వ్యవహరించారని, టీటీడీ, ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో భూమన కరుణాకర్ రెడ్డి తన ప్రైవేట్ సైన్యంతో నిత్యం అసత్య ప్రచారాలు చేశాడని బీఆర్ నాయుడు ఆరోపించిన విషయం తెలిసిందే. ఇటీవల టీటీడీలో జరిగిన ఘటనలో కరుణాకర్ రెడ్డి పాత్రపై సమగ్ర విచారణ చేపట్టాలని పోలీసులను కోరుతున్నానని అన్నారు.బీఆర్ నాయుడు చేసిన ఈ విమర్శలకు తాజాగా భూమన స్పందించారు. బీఆర్ నాయుడు నిజంగానే భక్తిపరుడే అయితే మొత్తం సీసీ కెమెరా ఫుటేజ్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఒకవేళ నిజంగానే మద్యం బాటిళ్లను వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా అక్కడ పెట్టివుంటే– టీటీడీ భద్రత ఏమైందని ప్రశ్నించారు. అలిపిరి వద్ద ఉన్న చెక్ పోస్ట్, టోల్ గేట్, టాస్క్ ఫోర్స్ సిబ్బందిని దాటుకుని మద్యం బాటిళ్లు తిరుమల కొండపైకి చేరేంత వరకూ చూస్తూ ఎలా ఉన్నారని, ఎందుకు పట్టుకోలేకపోయారని నిలదీశారు.తిరుమల నిఘా వ్యవస్థ కూడా ఏమైందని భూమన ప్రశ్నించారు. నిఘా వ్యవస్థ నిద్రపోతోండటం వల్లే



పవిత్రమైన తిరుమల కొండమీద ఎటువంటి సమస్యలు తలెత్తుతున్నాయని విమర్శించారు. బీఆర్ నాయుడుకు చెందిన ప్రైవేట్ సైన్యం, దళారీ సేన తిరుమల కొండపై రాజ్యమేలుతోందని, వాళ్లే అక్కడ తాగి పడేసి ఉండవచ్చని భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. కొండపై బీఆర్ నాయుడి అరాచకాలకు అంతెక్కడుందని అన్నారు. ఛానల్ కు అడ్వర్టయిజ్మెంట్లు ఇచ్చే వారికి దర్శనాలు చేయిస్తోన్నాడని, వారందరూ తాగి పడేసి ఉండొచ్చని భూమన ధ్వజమెత్తారు.

# అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ 2026 ఎప్పటి నుంచి ప్రారంభం కానుందంటే..?




అమరావతి :రిపబ్లిక్ డే సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ తన సేల్ వివరాలను నిన్న (జనవరి 8) వెల్లడించింది. ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే సేల్ జనవరి 17 వ తేదీ నుంచి ప్రారంభం కానుందని తెలిపింది. ఫ్లిప్‌కార్ట్ బ్లాక్, ప్లస్ మెంబర్లు 24 గంటల ముందుగానే సేల్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపింది. ఎణఖీజ బ్యాంకు క్రెడిట్ కార్డులపై 10 శాతం డిస్కౌంట్ ను అందిస్తామని వెల్లడించింది. అయితే డీల్స్ సహా ఇతర వివరాలు వెల్లడి కాలేదు.అయితే మరో ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రత్యేక సేల్ నిర్వహిస్తున్నట్లు తెలిపింది. అమెజాన్ మైక్రోసైట్ ఆధారంగా అమెజాన్ గ్రేట్ రిపబ్లిక్ డే సేల్ (గూఘిఒశీఅ +తీమఫ్ =వజూబఎశ్రీఙఛ ఖుఎ ఝఞశ్రీవ 2026) జనవరి 16 వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ాదీ× క్రెడిట్ కార్డు, జువీ× లావాదేవీలపై 10 శాతం డిస్కౌంట్ ను అందిస్తామని తెలిపింది. డీల్స్ సహా ఇతర వివరాలను వెల్లడించలేదు.అయితే ఫ్లిప్‌కార్ట్ తరహాలోనే అమెజాన్ ప్రీమియం యూజర్లు సేల్ లో ముందస్తుగా పాల్గొనే అవకాశం కల్పించే అవకాశం ఉంది. ఈ సేల్‌లో ర్తివీ డీల్స్, ట్రెండింగ్ డీల్స్, బ్లాక్‌బస్టర్ డీల్స్, బ్లాస్‌బస్టర్ డీల్స్ విత్ ఎక్స్ఛేంజీ, టాప్ 100 డీల్స్ వంటివి ఉండే అవకాశం ఉంది.అమెజాన్ రిపబ్లిక్ డే సేల్‌లో స్మార్ట్‌ఫోన్‌లు, ట్యాబ్లెట్స్, ల్యాప్‌టాప్‌లు, టీవీలు, కెమెరాలు, ఇయర్‌బడ్స్, స్పీకర్లు, స్మార్ట్‌వాచ్‌లు సహా అనేక ఉత్పత్తులపై డిస్కౌంట్ ను పొందే అవకాశం ఉందని తెలుస్తోంది. వీటితోపాటు కిచెన్ కు సంబంధించిన ఉత్పత్తులు, ఆరోగ్యం సహా ఫ్యాషన్ ఉత్పత్తులపై డీల్స్ ఉంటాయని అంచనా వేస్తున్నారు.ఈ సేల్ లో గేమింగ్ ఉత్పత్తులు, స్మార్ట్ గ్లాస్‌లు, వాషింగ్ మెషిన్‌లు, ప్రొజెక్టర్‌లు, రిఫ్రిజిరేటర్లు సహా ఇతర గృహోపకరణాలపై డీల్స్ ఉండే అవకాశం ఉంది. దీంతోపాటు అమెజాన్ ఉత్పత్తులు తగ్గింపు ధరకు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ సేల్ లో భాగంగా ఆపిల్, శాంసంగ్, సోనీ, వన్‌ప్లస్, షియోమీ, టీసీఎల్, ఎల్‌జీ, హెచ్‌పీ, బోట్, ఐకూ సహా అనేక బ్రాండ్‌లపై డిస్కౌంట్‌లను పొందే అవకాశం ఉందని తెలుస్తోంది.అమెజాన్ రిపబ్లిక్ డే సేల్ ప్రారంభ తేదీ వెల్లడించినా, ఎన్నిరోజులపాటు నిర్వహిస్తారనే సమాచారాన్ని వెల్లడించలేదు. ాదీ× క్రెడిట్ కార్డు లావాదేవీలపై 10 శాతం డిస్కౌంట్ అందిస్తామని తెలిపింది. అయితే ఎక్స్ఛేంజీ సహా ఇతర వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.దీంతోపాటు కేటగిరీల వారీగా డీల్స్‌ను వెల్లడించే అవకాశం ఉంది. రానున్న రోజుల్లో మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయి. అమెజాన్ ప్రైమ్ మెంబర్లు ముందుగానే సేల్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది.ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ సేల్ వివరాలను వెల్లడించింది. అయితే ఏయే ఉత్పత్తులపై ఎంత డిస్కౌంట్‌ను అందిస్తామనే వివరాలను మాత్రమే వెల్లడించలేదు. త్వరలో ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే సేల్‌కు సంబంధించిన వివరాలు కూడా అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నారు.

# జగన్ డబుల్ యాక్షన్..! రెండు ముక్కల్లో చెప్పేసిన మంత్రి ఆనం..!

అమరావతి :ఏపీలో ఒకప్పుడు వైఎస్సార్సీపీలో ఉండి, అక్కడి రాజకీయాలు తట్టుకోలేక పార్టీ నుంచి బయటికి వచ్చి టీడీపీలో చేరి ఎమ్మెల్యే, మంత్రి కూడా అయిన నెల్లూరు జిల్లా సీనియర్ నేత ఆనం రామనారాయణరెడ్డి ఇవాళ తన మాజీ బాస్ జగన్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కూటమిపై నిన్న జగన్ చేసిన విమర్శలకు కౌంటర్ ఇచ్చే ప్రయత్నంలో ఆనం చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశమవుతున్నాయి.జగన్ కు రెండు క్యారెక్టర్లు ఉన్నాయని, ఒకటి పైనేమో మృదుత్వంగా.. లోపల మాత్రం కర్కషత్వంగా ఉంటుందని ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. తనను తిరస్కరించి ప్రజలు తప్పుచేశారన్నట్లు మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనం అని ఆనం తెలిపారు. గతంలో జగన్ గంజాయి బ్యాచ్‌ను ప్రోత్సహించి యువశక్తిని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. చివరికి తన ఉనికిని కాపాడుకునేందుకు రాష్ట్రానికి తాను అంతా మంచే చేశానంటున్నాడని విమర్శించారు.కుప్పంలోని హంద్రీ-నీవా కాలువలో కృత్రిమ నీటిని పారించిన ఘనత జగన్ ది అన్నారు. తన హయాంలో అమాయకులను వాడుకుని వారి జీవితాలను నాశనం చేశాడని, పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ముందుకొస్తుంటే జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. విధ్వంసం, అరాచకాలు వైసీపీ సిద్ధాంతమని మంత్రి ఆనం తెలిపారు. ప్రాజెక్టులు పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరివ్వాలనే తపన, తాపత్రయం చంద్రబాబు ప్రభుత్వానిది అని ఆనం పేర్కొన్నారు. జగన్ హయాంలో రాష్ట్రం కరవు కాటకాలతో ఉందని, కానీ చంద్రబాబు హయాంలో సస్యశ్యామలంగా ఉంటుందని ఆయన



తెలిపారు. ఐదేళ్లపాటు కాంట్రాక్టర్ల వద్ద కమీషన్లు తీసుకునేందుకే జగన్ కాలం వెళ్లదీశారని, రాజధాని అమరావతిని నీరుగార్చినందుకు ఆ గ్రామాల ప్రజలు ఇప్పటికీ ఆయన్ను ఛీకొడుతున్నారని మంత్రి ఆనం గుర్తుచేశారు.

# టీటీడీలో సంచలనం..! జంగా కృష్ణమూర్తి గుడ్ బై..!

అమరావతి :ఏపీలో పల్నాడు జిల్లా టీడీపీ నేత జంగా కృష్ణమూర్తి ఇవాళ అనూహ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను టీటీడీకి పంపుతున్నట్లు మరో లేఖ విడుదల చేశారు. ఇందులో తన రాజీనామాకు గల కారణాల్ని కూడా ఆయన వివరించారు. దీంతో ఈ వ్యవహారం ఇప్పుడు పార్టీతో పాటు ప్రభుత్వంలోనూ తీవ్ర కలకలం రేపుతోంది.రెండు రోజులుగా ఆంధ్రజ్యోతి పత్రికలో తనపై వచ్చిన తప్పుడు కథనాలకు మనస్తాపం చెంది టీటీడీ బోర్డు సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు టీడీపీ నేత జంగా కృష్ణమూర్తి లేఖలో తెలిపారు. గతంలో తనకు కేటాయించిన బాలాజీనగర్ ప్లాట్ నంబర్ 2 ఇప్పటికీ ఖాళీగా ఉందని, దాన్ని తిరిగి కేటాయించాల్సిం



దిగా సీఎం చంద్రబాబును కోరినట్లు జంగా తెలిపారు. దీంతో చంద్రబాబు బోర్డుకు దీన్ని పంపారని, బోర్డు కూడా దీన్ని ఆమోదించి తీర్మానం చేసినట్లు వెల్లడించారు.కానీ వాస్తవాన్ని అవాస్తవంగా ప్రచారం చేస్తూ తనపై తప్పుడు కథనాలు రాస్తున్నారని జంగా కృష్ణమూర్తి ఆరోపించారు. తన వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నట్లు తెలిపారు. నిన్నటి కేబినెట్ భేటీలో వాస్తవాలు తెలుసుకోకుండా బోర్డు నిర్ణయాన్ని రద్దు చేయాలని నిర్ణయించడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. దీనిపైనే ఆయన మనస్తాపం చెంది పదవి వదులుకుంటున్నట్లు పరోక్షంగా జంగా చెప్పుకొచ్చారు. శ్రీవారి సేవ చేసుకునే అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు, టీటీడీకి రుణపడి ఉంటానన్నారు. అలాగే స్వామివారికి సేవ చేసుకునే అవకాశం కోల్పోతున్నందుకు శ్రీవారికి క్షమాపణలు కోరారు.

# Biofuels and India’s Green Energy Future

For India, the transition to biofuels aligns with its twin goals of energy security and environmental responsibility Earth’s climate is changing at a faster pace than ever before. Rising temperatures, shifts in precipitation patterns, melting glaciers, rising sea levels and higher frequency of extreme weather events are a few indicators of the gloom that stairs us in the face. A lot of this has been due to human activity, especially burning of fossil fuel which has led to release of greenhouse gases which trap the heat. This is heating up the planet and ruining our own chances of survival in the long term.In this scenario the push for clean, renewable and locally sourced energy has become more urgent than ever. Biofuels have emerged as a vital alternative to fossil fuels — offering a sustainable, lower-emission pathway to power our industries and vehicles. For a growing and energy-hungry nation like India, the relevance of biofuels goes far beyond environmental benefits. They promise energy independence, economic opportunities in rural areas and a more resilient future.Biofuels, which are derived from organic material such as agricultural waste, non-edible oilseeds and even algae, emit far fewer greenhouse gases than traditional petroleum-based fuels. Transitioning to them not only supports India’s climate goals under the Paris Agreement but also reduces its overwhelming dependence on imported crude oil, which currently covers more than 80 per cent of its oil needs. The advantages also extend to the agricultural sector, where farmers can find new income streams by selling crop residues and organic waste, which are often burned or discarded.India has taken notable steps to tap into this potential. The National Policy on Biofuels, first launched in 2018 and updated in 2022, has set ambitious targets. India has reached a milestone in its journey toward energy independence and environmental sustainability. The nation has achieved 20 per cent ethanol blending in petrol by March 2025. In less than a decade, ethanol blending has jumped from 1.5 per cent in 2014 to over 12 per cent in 2024 — a dramatic improvement.In 2023, India further cemented its leadership role by launching the Global Biofuels Alliance during the G20 Summit, aiming to foster international collaboration on research, production and standards for biofuels. Alongside these national and international efforts, schemes like SATAT (Sustainable Alternative Towards Affordable Transportation) have encouraged the establishment of thousands of compressed biogas plants, turning organic waste into clean energy.However, challenges remain. Feedstock availability is inconsistent and often seasonal, making logistics and supply chain management difficult. Second-generation biofuels, which use crop residues and waste rather than sugarcane or corn, are still more expensive to produce. There are also technological hurdles in processing certain kinds of biomass efficiently. Without sufficient investment in research and infrastructure, scaling up production remains a complex task. Despite these obstacles, the direction is clear. India’s growing emphasis on biofuels is more than a green initiative — it is a strategic move to secure its energy future, strengthen rural economies and assert global leadership in sustainable development.

# Indian Muslim: A Call for Reform and Renewal

The way forward lies in embracing constitutional values not just legally, but culturally — by advancing women’s rights, and prioritising education rooted in both Islamic principles and democratic ethos The Constitution is the elixir of democracy. It is a covenant that all citizens of a country have agreed to adhere to. It is a guarantee of equality in the eyes of the law. It is armour that protects the weak and holds the mighty accountable. Even though riddled with umpteen roadblocks and deliberate attempts to muzzle its spirit, it has kept its flame afire. Muslims of India have dutifully followed the Constitution, yet their reverence or preference, to be honest, has been for religious texts that remain popular as per the sectarian orientation of a Muslim section. Seemingly, Muslims publicly embraced the Constitution only during the Citizenship Amendment Act (CAA) agitation some years ago when they feared probable loss of citizenship of millions among them. It is a sad commentary on a community whose top leadership was at the vanguard of shaping the Constitution that was so painstakingly promulgated by sieving through the best of canons from across the globe.Maulana Azad, Sir Syed Muhammad Saadullah, and Tajamul Hussain — all members of the Constituent Assembly — significantly contributed to India’s Constitution. These dignitaries were well-versed in details of religious injunctions and saw in the Indian Constitution nothing that would forbid compliance with Islam concurrently with the law of the land. Muslims are oblivious to the fact that it was due to the participation of these stalwarts in the Constituent Assembly that some milestone provisions became part of the Constitution. Examples include:

Ensuring equality before the law (Article 14)

Prohibiting discrimination based on religion, race, caste, sex, or place of birth (Article 15)

Guaranteeing freedom of religion (Articles 25–28)

These are guarantees for the protection of cultural, educational, and linguistic rights of Muslims and others. However,



the following 75 years saw Muslims clinging to regressive clerics, as they had been doing during the Colonial and Mughal periods. Such clerics almost had hegemonic control over the general Muslim masses. As a result, societal reforms have been either sparse or obstinately decremental. Calls for modernisation and reform have been repeatedly resisted. A mere meandering through a Muslim locality would uncloak the reality that a larger section of the population is in the grip of traditional and hackneyed texts, which are propagated by demagogic religious figures. These figures —self-acclaimed authorities on Islam within both Sunni and Shia streams — can be seen on community fora, television studios, and most prominently on social media.Sometimes even such figures from Pakistan are followed as much in India as indigenous maulvis. One of the most problematic outcomes of such traditional following is that Muslims begin to adopt certain theocratic ideologies that are often propounded by the aforementioned theologians. For years, a portion of Muslims followed the hardline doctrine of Jamaat-e-Islami, which had declared modern democracy as “anathema” to Islamic principles of governance.Some of its organisational contours still resonate with separatist tendencies. Similarly, a section of Indian Muslims have followed clerics groomed in Wahhabi moorings. Such clerics have openly called for the establishment of a Khilafat (Caliphate) in India and the world at large. Some have even persuaded their followers to embark on “conversion” of their non-Muslim compatriots.These two theological thoughts have been prevalent despite their trouble potential in the Indian milieu. In recent years, such clerics have slowly disappeared and their views too have been thrown into obscurity — but their residue may sprout here and there. This is the danger.In such a backdrop, embracing the Constitution tightly, promoting secularism, and initiating intra-community reforms will be the best possible remedy to correct the ills of the past and enter the 21st-century future. Strengthening secularism would not only enhance Muslims’ own social standing but also contribute to India’s unity and progress. In order to align themselves with the Constitution, Muslims must begin reforming their personal or traditional laws in light of — and in the spirit of — laid-down canons. The community must champion reforms ensuring equal status for women. There must be much greater emphasis on women’s education, including higher education, and it must be ensured that they find a voice in society. Such measures are not alien to Islamic principles but resonate strongly with the Quranic emphasis on justice, equality, and human dignity. These principles, in fact, converge with the values enshrined in India’s Constitution, especially the Directive Principles that stress fraternity and equality. Reform should not be seen as a betrayal of Islam but as its true fulfilment. The Quran repeatedly emphasises welfare, progress, and societal well-being. Therefore, there must be greater debate among all sections of Muslims in an effort to think in the context of the times we live in and accept the need to adapt to modern society.However, these reforms must be community-driven, not forced by governmental fiat, as has been the present effort. Any effort to force reform and changes in laws will be met with resistance and is likely to fail.Muslims are very personal about their personal laws, and hence their sensitivity must be kept in mind while updating their software in the Constitutional mould. Once Muslims are able to successfully ingrain constitutionalism in their outlook and reshape their Shariah-oriented religiosity in its light, they can claim various safeguards that the Constitution offers citizens of India — especially those groups that are minorities and are thus marginalised in myriad ways.Muslims must demand constitutional guarantees for the security of life, protection of property, and a fair, level playing field. Strength through merit, not political crutches, should be the guiding philosophy. Muslims may take a cue from the national life of Parsis in India. They are also a minority, albeit a minuscule one. They have amalgamated into India as sugar dissolves in milk — making it sweet and healthy. Parsis figure among the top-notch constitutionalists in India.The Indian judicial landscape is dominated by them. Their legal acumen and scholarship have made them almost saintly figures in their domain. It is seldom heard that Parsis nurture any phobia while living in India. It is not recommended that Muslims should turn into experts on the Constitution overnight, but they must make it a vision for their collective life that the Constitution becomes their leading light. The discussions in their societies must revolve around issues that directly involve some constitutional angle. It will foment in them a knowledge-oriented attitude. They will slowly turn wary of religious clichés that are chasing them in the form of ideologies or merely in the form of wily clerics. Their leaders and opinion-makers must understand that they are an indivisible part of the Indian nation. In keeping with the inclusive spirit of the Constitution, Muslim leaders must now integrate — and even assimilate — into the Indian mainstream. Muslims in general must accept pluralism, fairness, and justice as the basis for living together in dignity and security.The Indian Constitution naturally inculcates such values among its followers. If Muslim folks follow this lead more forcefully, and almost with a missionary zeal, it will be the right direction for the community at the right time in history.

# Language imposition row

Maharashtra withdraws its resolution to implement 3-language policy after huge backlash in the stateThe Maharashtra Government has withdrawn two Government resolutions (GRs) related to the implementation of the three-language policy in schools, following a fierce backlash from opposition parties and civil society over what was perceived as the imposition of Hindi. Chief Minister Devendra Fadnavis announced that a new committee headed by noted educationist Dr Narendra Jadhav would re-examine the language policy in detail and submit a report within three months. Until then, both resolutions issued on April 16 and June 17 have been scrapped.The controversy first erupted when the Government issued a GR in April making Hindi a compulsory third language for students in Classes 1 to 5 in English and Marathi medium schools. Opposition parties, including the Shiv Sena (UBT), Nationalist Congress Party (Sharad Pawar faction), and Maharashtra Navnirman Sena, termed the policy an attempt to erode regional identity and promote a cultural homogenisation under the guise of national integration. The resistance to Hindi is not unique to Maharashtra; southern states like Tamil Nadu, Karnataka, Kerala, and Andhra Pradesh have historically pushed back against any perceived attempt to promote Hindi at the expense of their native languages. This opposition is rooted in a mix of cultural pride, historical memory, and concerns about linguistic equity. In states like Tamil Nadu, anti-Hindi agitations of the 1960s left a deep imprint, shaping the political and cultural outlook for generations. In Maharashtra, the assertion of Marathi identity has always played a central role in political discourse. Any attempt to dilute this through what is seen as a "national" agenda often provokes strong emotional and political responses. The core concern in these regions is that Hindi, already dominant in the central Government and national media, is being imposed through educational policies that ignore local linguistic contexts. Critics argue that while students in non-Hindi-speaking states are expected to learn Hindi, there is no reciprocal encouragement for Hindi-speaking students to learn regional languages like Marathi, Tamil, or Kannada. This one-sided policy direction fosters a sense of marginalisation and cultural erosion. At its heart, this controversy is a reflection of India's enduring challenge: how to balance national integration with linguistic diversity.Language in India is more than a means of communication; it is an emblem of identity, history, and emotional belonging. The issue is not with learning Hindi per se, but with the manner in which it is introduced and the lack of choice it implies. Voluntary, interest-driven language learning is welcome. Coercive mandates, however, tend to backfire. Going forward, Maharashtra's decision to put the policy on hold and form an expert panel is a step in the right direction. It acknowledges the need for dialogue, consultation, and a broader consensus on something as sensitive as language education. India's strength lies in its linguistic diversity. Efforts to unify the country through language should celebrate that plurality rather than suppress it. As the panel led by Dr Jadhav begins its work, the hope is that it will recommend a policy that upholds the rights of every child to learn the language he wants.

# How extreme weather is undermining India's infrastructure and economy

From roads that melt in summer heat to power plants shutting down for lack of water, and telecom networks buckling under extreme weather stress, India's highways, railways, energy grids, ports, and defence posts are increasingly vulnerable to climate shocksClimate change isn't just about erratic rains, heatwaves, and extreme weather events leading to natural disasters; it's silently and actively wearing down the very backbone of our nation, impacting its infrastructure and consequently its economy in a very subtle manner. India's essential infrastructures — from the highways and railways to power grids, ports, airports, water systems, and telecom networks — are facing a growing crisis.As if in science fiction, railway tracks, originally designed to operate within a limited temperature range, are reported to be twisting like snakes in the extreme summer heat, and newly paved roads melt under one's feet. In 2023, extreme heatwaves saw railway tracks buckle and twist in places like Jharkhand's Dilwa station. Similar incidents were reported across several states, leading to the deployment of special monitoring teams, strict summer safety protocols, and even speed restrictions on vulnerable sections to prevent accidents. Our roads are suffering too. In April 2023, a brand-new 200-metre stretch of road in Surat, connecting the Chandra Shekhar Azad Bridge to Adajan Patiya, literally began to melt under scorching heat. This incident starkly highlighted how fragile Indian roads become if they are not made from climate-resilient materials and consider outdated temperature thresholds.Excessive rains bring a different set of problems. Rainwater seeps into tiny cracks developed due to extreme weather conditions creating potholes and, in severe cases, causing large road sections to collapse. Considering that over 60 per cent of goods and 85 per cent of people in India depend on road transport, such climate-induced damage is a huge threat. It impacts our safety, access to healthcare systems, the efficiency of supply chains for essential goods, and ultimately, the country's economic development. The power supply also feels the heat, quite literally. Hydropower, which makes up about 13 per cent of the country's energy, is at risk. Its reliance on steady river flows makes it vulnerable to erratic monsoons, landslides, and melting glaciers, all of which can disrupt power generation. Similarly, thermal power plants, which provide about 83 per cent of India's electricity, need massive amounts of water for cooling. This makes them incredibly vulnerable, impacts generation capacity and may trigger electricity shortfalls across critical regions. The Parli thermal power station in Maharashtra, crucial for its Marathwada region, has faced repeated shutdowns due to dangerously low reservoir levels. In March 2016, the 1,720 MW Raichur Thermal Power Station in Karnataka was also forced to shut several units amid severe water shortages. Between 2013 and 2016, 14 of India's 20 largest thermal utility firms had to suspend operations at various points due to insufficient water, causing an estimated loss of `9,100 crore. With soaring heatwaves, demand for electricity goes up pushing the power grids to their limits. Delhi's power demand in the summer of 2024 breached 8,300 megawatts — the highest ever recorded in the National Capital Territory — placing immense stress on the city's electrical infrastructure. The hot climate and stressed electrical infrastructure contribute to a sharp rise in electrical fires. The telecommunication systems are under pressure since the mobile towers, data centres, and internet cables are also at risk from floods, strong winds, and extreme heat. Data centres, needing cool environments, are at constant risk of overheating during heat waves, threatening service continuity. In addition to the civilian set-up, the defence infrastructures are also increasingly exposed to extreme weather conditions.On the coasts, cyclonic storms and coastal flooding impact the naval facilities. The Hudhud in 2014, for example, caused extensive damage to facilities on the eastern coast. In the Himalayas, Indian Army posts in high-altitude regions like Siachen and parts of Ladakh do face the impact of glacial retreat and unpredictable weather. Melting permafrost weakens foundations, while sudden avalanches and flash floods pose increasing risks to soldiers and supplies. In 2021, a glacier burst in Uttarakhand's Chamoli district destroyed bridges and roads critical to the region.The vulnerability of urban infrastructure to climate-change-related vagaries gets further increased due to unplanned constructions on wetlands, blocking of drains, paving of areas, and lack of infrastructure upgradation. In Bengaluru, for example, rainfall in September 2022 inundated major tech parks and upscale housing complexes, causing the requirement of an estimated



`225 crore for repair to roads and buildings, and restoration of businesses. Bengaluru's IT sector suffered major disruptions, with productivity losses running into millions.Chennai's catastrophic floods in December 2015, which killed over 400 people and caused thousands of crores in property damage highlight the dangers of ignoring urban hydrology and the impact of climate change. Mumbai's vulnerability to flooding has been on public display almost every monsoon season with the July 2005 deluge etched in memory: 944 mm of rainfall in a single day, claiming over 1,000 lives. In 2023, parts of central and east Delhi went underwater, revealing that the capital's aged and often clogged drainage systems are easily overwhelmed by erratic rainfall. The Hyderabad flash floods of October 2020 were contributed by cloudbursts, delivering over 190 mm of rainfall in 24 hours.Over 70 people lost their lives, thousands were displaced, and property damage was estimated at over `8,000 crore. Again, the devastating impacts of Cyclone Amphan in 2020 and Cyclone Yaas in 2021 laid bare the fragility of its urban systems in the wake of extreme weather activities. While urban centres like Guwahati are witnessing repeated waterlogging and landslides; the 2013 Kedarnath disaster, floods in Srinagar in 2014, and the unusually heavy rains in 2019 in Patna with immense damages therefrom are a stark reminder of the urgent need to prioritise climate change preparedness.Insecurity over land and water is contributing to rising conflicts between communities, especially in regions where traditional resource-sharing systems are breaking down under environmental stress. The "climate-displaced" populations that comprise mostly poor people often lack legal protection and access to adequate compensation, exacerbating existing inequalities. Simultane ously, the burden on public institutions — healthcare, forestry, sanitation, disaster response, and policing — continues to grow, making it harder for the state to deliver services equitably. The conceptualisation of forests as a form of natural infrastructure is gaining increasing traction, emphasising their critical role in providing essential ecosystem services that directly parallel those traditionally associated with human-built systems.Much like engineered infrastructures, forests regulate hydrological cycles, contributing significantly to flood control through water retention and gradual release; and perform large-scale carbon sequestration, acting as vital sinks for atmospheric carbon dioxide. This perspective can facilitate a shift towards more sustainable planning and development practices that integrate natural capital alongside conventional infrastructure investments. Climate-proofing India's future has no alternative.The recurring incidences of damage to infrastructure relatable to climate change expose dangerous flaws in our infrastructure, much of which, built decades ago, simply wasn't designed for today's climate extremes. India needs a major shift in how it plans and develops. It must design for the future (i.e., build infrastructure that can withstand higher temperatures, heavier rains, and stronger storms); protect natural defences by restoring forests, lakes, wetlands, and green spaces; implement land-use regulations that consider climate risks; and prioritise funds for climate-resilient upgrades and advanced early warning systems.Simultaneously it must involve local communities in planning and disaster preparedness and empower them duly recognising their unique knowledge. Addressing the emergent challenges requires not just environmental action, but coordinated policy efforts across urban development, environment, forestry, health, and disaster management to ensure that climate resilience goes hand in hand with social justice and national cohesion. Climate change is no longer a distant threat; it's here, impacting every aspect of our lives. Addressing it isn't just an environmental issue; it's crucial for India's economic stability, social well-being, and national security. The time to act is now.










# తిలక్ వర్మకు గాయం.. బీసీసీఐ కీలక అప్‌డేట్!



టీమిండియా స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ గాయంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) స్పందించింది. బుధవారం(జనవరి 7) రాజ్‌కోట్‌లో తిలక్ వర్మ వృషణాలకు శస్త్ర చికిత్స జరిగిందని తెలిపింది. గురువారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తిలక్ వర్మ.. ప్రస్తుతం బాగానే ఉన్నాడని పేర్కొంది. ఈ సర్జరీ కారణంగా న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో తొలి మూడు మ్యాచ్‌లకు తిలక్ వర్మ దూరంగా ఉంటాడని తెలిపింది.'న్యూజిలాండ్‌తో తొలి మూడు టీ20లకు తిలక్ వర్మ దూరమయ్యాడు. బుధవారం రాజ్‌కోట్‌లో తిలక్ వర్మకు వృషణాల్లో సర్జరీ జరిగింది. గురువారం ఉదయమే అతను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. శుక్రవారం హైదరాబాద్‌కు వెళ్లనున్నాడు. ప్రస్తుతం అతని ఆరోగ్యం నిలకడగా ఉంది.అతని నొప్పి పూర్తిగా తగ్గిన తర్వాత ఫిజికల్ ట్రైనింగ్ మొదలు పెడుతాడు. ఆ తర్వాత స్కిల్ బేస్డ్ యాక్టివిటీలు చేస్తాడు. ప్రస్తుతానికి తిలక్ వర్మ న్యూజిలాండ్‌తో తొలి మూడు టీ20లకు దూరమయ్యాడు. గాయం నుంచి పూర్తిగా కోలుకొని ఫిట్‌నెస్ సాధిస్తే మిగతా రెండు మ్యాచ్‌ల్లో బరిలోకి దిగుతాడు.'అని బీసీసీఐ తమ ప్రకటనలో పేర్కొంది.ఫిబ్రవరి 7న టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో తిలక్ వర్మకు శస్త్రచికిత్స జరగడం టీమిండియాకు ఆందోళన కలిగించే అంశం. విజయ్ హజారే ట్రోఫీలో బెంగాల్‌తో మ్యాచ్ కోసం హైదరాబాద్ జట్టుతో తిలక్ రాజ్‌కోట్ వెళ్లాడు. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో బరిలోకి దిగాడు. మ్యాచ్ సందర్భంగా అతనికి ఎలాంటి గాయం కాలేదు. కానీ బుధవారం తీవ్రమైన నొప్పితో విలవిల్లాడాడు. స్కానింగ్ తీశాక.. సర్జరీ అవసరమని వైద్యులు సూచించారని ఓ బీసీసీఐ అధికారి తెలిపాడు. బీసీసీఐ స్పెషలిస్ట్ డాక్టర్లు సైతం సర్జరీ చేయాల్సిందేనని చెప్పడంతో తిలక్ వర్మకు శస్త్ర చిక్సిత చేయించుకున్నాడని సధరు అధికారి మీడియాకు వెల్లడించాడు.న్యూజిలాండ్‌తో ఈ నెల 21న ఐదు టీ20ల సిరీస్ ప్రారంభం కానుంది. 28న రెండో టీ20, 31న మూడో టీ20 జరగనుంది. ఈ మూడు మ్యాచ్‌లకు తిలక్ దూరమయ్యాడు. అతని స్థానంలో ఆడే ఆటగాడిని బీసీసీఐ ఇంకా ఎంపిక చేయలేదు. శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్ రేసులో ఉన్నారు. ఒకవేళ తిలక్ వర్మ పూర్తిగా కోలుకొని చివరి రెండు టీ20ల్లో బరిలోకి దిగితే.. టీ20 ప్రపంచకప్ కూడా ఆడనున్నాడు.

# నీ అవ్వ..నన్నే తప్పిస్తారా? వరల్డ్ రికార్డ్‌తో రుతురాజ్ గైక్వాడ్ అరాచకం!

న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ఎంపికవ్వని రుతురాజ్ గైక్వాడ్.. తన బ్యాట్‌తోనే సెలెక్టర్లకు సమాధానమిచ్చాడు. విధ్వంసకర శతకంతో చెలరేగి వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. 'నీ అవ్వ నన్నే తప్పిస్తారా?' అని బౌలర్లను శతక్కొట్టాడు. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా గురువారం గోవాతో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ విధ్వంసకర సెంచరీతో అరాచకం సృష్టించాడు. తద్వారా లిస్ట్-ఏ క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 20 శతకాలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను విరాట్ కోహ్లీ, బాబర్ ఆజామ్ ఆల్‌టైమ్ రికార్డ్‌లను బద్దలుకొట్టాడు.శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్ గాయాల నేపథ్యంలో సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా పిలుపును అందుకున్న రుతురాజ్ గైక్వాడ్.. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో నాలుగో స్థానంలో బరిలోకి దిగాడు. తొలి వన్డేలో విఫలమైనా..రెండో వన్డేలో సెంచరీతో చెలరేగాడు. మూడో వన్డేలో అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అయితే గిల్, అయ్యర్ అందుబాటులోకి రావడంతో న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ నుంచి రుతురాజ్ ఉద్వాసనకు గురయ్యాడు.ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. రాబిన్ ఊతప్ప అయితే.. భారత సెలెక్టర్లపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముంబై, ఢిల్లీ, పంజాబ్ ఆటగాళ్లకే భారత జట్టులో సుస్థిరం స్థానం ఉంటుందని, రుతురాజ్‌కు అన్యాం జరిగిందని మండిపడ్డాడు.రుతురాజ్ గైక్వాడ్ మాత్రం సెలెక్టర్ల నిర్ణయంపై స్పందించలేదు. మౌనంగా తన బ్యాట్‌తోనే వారికి దిమ్మతిరిగే బదులిచ్చాడు. గోవాతో మ్యాచ్‌లో 2 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న మహారాష్ట్రను రుతురాజ్ సెంచరీతో ఆదుకున్నాడు. 131 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 134 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దాంతో మహారాష్ట్ర 249 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ చేసి 3 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇది రుతురాజ్ గైక్వాడ్‌కు 20వ లిస్ట్-ఏ సెంచరీ.అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా రుతురాజ్ నిలిచాడు. 95 ఇన్నింగ్స్‌ల్లోనే అతను ఈ ఫీట్ అందుకున్నాడు. ఈ క్రమంలో కోహ్లీ, బాబర్ ఆజామ్ రికార్డులను బద్దలు కొట్టాడు. 131 లిస్ట్-ఏ ఇన్నింగ్స్‌ల్లో బాబర్ ఆజామ్ 20 శతకాలు నమోదు చేయగా.. కోహ్లీ 143 ఇన్నింగ్స్‌ల్లో 20 సెంచరీలు అందుకున్నాడు.లిస్ట్-ఏ క్రికెట్‌లో కనీసం 50 ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్లలో అత్యధిక సగటు కలిగిన బ్యాటర్‌గా రుతురాజ్ గైక్వాడ్ నిలిచాడు. అతని సగటు 58.83 కాగా.. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ బెవాన్ 57.86 సగటుతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. దేశవాళీ క్రికెట్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లోనూ తన సత్తా నిరూపించుకున్నా రుతురాజ్ గైక్వాడ్‌కు అవకాశాలు ఇవ్వకపోవడంపై మాజీ క్రికెటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు రుతురాజ్ గైక్వాడ్‌ను ఎంపిక చేయాల్సిందని రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. మిడిలార్డర్‌లో అతను స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడుతాడని, అతన్ని జట్టులో కొనసాగించాల్సిందని అభిప్రాయపడ్డాడు.

# 'రాజాసాబ్' మూవీ రివ్యూ

నటీనటులు: ప్రభాస్- సంజయ్ దత్- జరీనా వాహబ్- నిధి అగర్వాల్- మాళవిక మోహనన్- రిద్ధి కుమార్- అమ్ము అభిరామి- బొమన్ ఇరానీ- సత్య- ప్రభాస్ శీను- వీటీవీ గణేష్ తదితరులు
సంగీతం: తమన్
ఛాయాగ్రహణం: కార్తీక్ పళణి
నిర్మాత: టీజీ విశ్వప్రసాద్
రచన-దర్శకత్వం: మారుతి




ప్రభాస్ లాంటి పాన్ ఇండియా సూపర్ స్టార్.. మారుతి లాంటి మిడ్ రేంజ్ సినిమాలు చేసుకునే దర్శకుడితో సినిమా చేయబోతున్నట్లు సమాచారం బయటికి వచ్చినపుడు అంతా ఆశ్చర్యపోయారు. ప్రభాస్ అభిమానులైతే ఈ సినిమా వద్దే వద్దు అన్నారు. కానీ ప్రభాస్.. మారుతిని నమ్మి ముందుకు వెళ్లిపోయాడు. 'రాజాసాబ్' ప్రోమోలు చూస్తే.. మారుతి ఏదో అద్భుతం చేస్తాడని అనిపించింది. ప్రభాస్ అభిమానులు కూడా నెగెటివిటీనంగతా పక్కన పెట్టి తమ హీరో లాగే మారుతి మీద నమ్మకం పెట్టారు. మరి వీళ్లందరి నమ్మకాన్ని మారుతి నిలబెట్టాడా? తెలుసుకుందాం పదండి.కథ: రాజు (ప్రభాస్) తల్లిదండ్రులను కోల్పోయిన కుర్రాడు. అతడికి తన నానమ్మ గంగాదేవి (జరీనా వాహబ్) అంటే పంచ ప్రాణాలు. ఐతే అనారోగ్యం పాలై అల్జీమర్స్ తెచ్చుకున్న గంగాదేవి.. ఎన్నో ఏళ్ల ముందు తనను వదిలి వెళ్లిపోయిన భర్త కనకరాజు (సంజయ్ దత్) కోసం వేచి చూస్తుంటుంది. ఆమె కోసం ఎలాగైనా తన తాతను వెతికి తీసుకురావాలని తాను ఉన్న ఊరి నుంచి హైదరాబాద్ బయల్దేరతాడు రాజు. అక్కడ తాతను వెతికే క్రమంలో.. సిటీకి దూరంగా అడవిలో పాడుబడ్డ బంగ్లాలోకి రాజు అతడి మిత్ర బృందం వెళ్తుంది. అక్కడే తన తాత గురించి ఆశ్చర్యకర విషయాలు తెలుస్తాయి రాజుకు. ఆ విషయాలేంటి.. అతడి తాతకు ఏమైంది.. తన నానమ్మ కోరికను రాజు తీర్చగలిగాడా.. ఈ సంగతులన్నీ తెర మీదే తెలుసుకోవాలి.

**కథనం- విశ్లేషణ:** హార్రర్ కామెడీ సినిమాలు తీయడంలో మారుతి నైపుణ్యం ఎలాంటిదో పుష్కరం కిందటే 'ప్రేమకథా చిత్రమ్'లో చూశాం. అప్పటికి అతనో చిన్న దర్శకుడు. తక్కువ వనరులతోనే ఒక ట్రెండు సృష్టించే సినిమా తీశాడతను. ఇప్పుడు మళ్లీ అతను హార్రర్ నేపథ్యంలో ఒక కథను ఎంచుకుంటే.. ప్రభాస్ లాంటి పాన్ ఇండియా సూపర్ స్టార్ దొరికాడు. వందల కోట్ల బడ్జెట్ తో పాటు అడిగిందల్లా ఇచ్చే నిర్మాణ సంస్థ అండ లభించింది. టాప్ టెక్నీషియన్లు.. బోలెడంతమంది ఆర్టిస్టులు.. ఇలా ఏం కోరుకుంటే అవన్నీ సమకూరాయి. అన్నింటికీ మించి మూడేళ్లకు పైగా సమయమూ దొరికింది. వెండితెరపై అద్భుతాన్ని ఆవిష్కరించడానికి ఇంతకంటే ఏం కావాలి? కానీ మారుతి ఓ గొప్ప అవకాశాన్ని వృథా చేశాడు. ప్రేక్షకుల అంచనాలకు మించి ఏదో చేయాలని.. తనకు పట్టున్నఅంశాలను వదిలేసి.. హార్రర్ కథతో ఒక సైకలాజికల్ గేమ్ ఆడాలని చూశాడు. ఆ కాన్సెప్ట్ కొత్తగా అనిపించినా.. దాన్ని సరిగా డీల్ చేయలేక కంగాళీగా మార్చేయడంతో 'రాజాసాబ్' ప్రేక్షకుల అంచనాలకు దూరంగా నిలిచిపోయింది. ప్రభాస్ చాన్నాళ్ల తర్వాత జోష్ ఉన్న.. ఎనర్జిటిగ్గా అనిపించే.. ఫుల్ లెంత్ రోల్ లో కనిపించడం అభిమానులను సంతోషపెట్టినా.. కొన్ని ఎపిసోడ్ల వరకు ఆకట్టుకున్నా.. సుదీర్ఘ నిడివితో సాగే 'రాజాసాబ్' ప్రేక్షకుల సహనానికి పరీక్ష పెడుతుంది.

'రాజాసాబ్' మూడు గంటలకు పైగా నిడివి ఉన్న సినిమా. ఇంత సుదీర్ఘ నిడివిలో కూడా కథేంటో ప్రేక్షకులకు అర్థమయ్యేలా చెప్పకపోవడం.. ఏ పాత్రనూ కన్విన్సింగ్ గా ప్రెజెంట్ చేయలేకపోవడం ఈ సినిమాకున్న అతి పెద్ద సమస్య. విలన్ చెడ్డవాడు అయినా సరే.. అతనో లక్ష్యంతో ఉన్నాడు అంటే దాని వెనుక బలమైన కారణం కనిపించాలి. అతను విపరీత మనస్తత్వంతో ప్రవర్తిస్తున్నాడు అంటే దానికీ సరైన రీజనింగ్ ఉండా?లి. వీటితో ప్రేక్షకులు కన్విన్స్ కావాలి. కానీ 'రాజాసాబ్'లో అసలు విలన్ లక్ష్యమేంటో.. అతనేం సాధించాలనుకుంటున్నాడో అర్థం కాదు. అతడికి సంపద మీద ఆశ అంటారు. పోనీ ఆ సంపదను సొంతం చేసుకుని దాన్ని అనుభవిస్తాడా అంటే అదేమీ చేయడు. ఊరికే సంపద పోగేసుకుని ఒకచోట కూర్చుంటాడు. తన భార్య మీదే అతను ఎందుకు పగ సాధిస్తుంటాడనడానికీ సరైన కారణం ఉండదు. అసలు విలన్ పాత్ర పర్పస్ ఏంటన్నదే కన్విన్సింగ్ గా చెప్పలేకపోయాడు దర్శకుడు. విలన్ చేసిన దయ్యం పాత్రను చూస్తే ఎక్కడా రవ్వంత కూడా భయం కలగకపోవడం దానికున్న అతి పెద్ద బలహీనత. ఇక ఈ కథలో నానమ్మ-మనవడి మధ్య ఎమోషన్ ఎంతో కీలకం. తన నానమ్మ కోసమే హీరో ప్రాణాలకు తెగించి పోరాడతాడు. ఎన్నో విన్యాసాలు చేస్తాడు. కానీ అతను అంత చేయాలి అంటే ముందు నానమ్మ-మనవడి మధ్య బంధాన్ని బలంగా చూపించడం.. ఆ ఎమోషన్ జనాలకు పట్టేలా చేయడం చాలా అవసరం. ఇక్కడ అదీ జరగలేదు. కథకు అత్యంత కీలకమైన మూడు పాత్రల్లో వేటితోనూ ఎమోషనల్ కనెక్ట్ ఏర్పడనపుడు ఇక ఈ కథతో ఎలా ట్రావెల్ చేయగలం?

మరి మూడు గంటల నిడివిలో మారుతి ఇంకేం చేశాడు అంటే.. ఒకరు ఇద్దరు సరిపోరని.. ఏకంగా ముగ్గురు హీరోయిన్లను పెట్టి రొమాంటిక్ ట్రాక్స్ నడిపించాడు. కమెడియన్లను పెట్టి నవ్వించడానికీ ప్రయత్నించాడు. కానీ ఇటు రొమాన్సూ పండలేదు. అటు కామెడీ పెద్దగా పేలలేదు. ఇంకోవైపు హార్రర్ ఫ్యాక్టర్ సైతం పెద్దగా పని చేయలేదు. హీరోయిన్లు ముగ్గురూ పోటీ పడి అందాల విందు చేశారు కానీ.. వాళ్ల పాత్రల్లో ఒక్కటీ క్లిక్ కాలేదు. ముగ్గురు హీరోయిన్లతో హీరో రొమాన్స్ పూర్తిగా తేలిపోయింది. తొలి గంటలో దర్శకుడు పెద్దగా కథలోకి వెళ్లకుండా హీరోయిన్లతో ఆట పాటలు.. కామెడీ ట్రాకులతోనే కాలక్షేపం చేయించడానికి చూడడంతో విసుగొచ్చేస్తుంది. విలన్ పాత్ర రంగ ప్రవేశంతో ఇంటర్వెల్ ముంగిట ప్రేక్షకులు తొలిసారిగా కొంచెం సినిమాలో ఇన్వాల్వ్ అవుతారు. విలన్ దగ్గర బందీలైపోయిన హీరో అండ్ గ్యాంగ్ అక్కడి నుంచి ఎలా బయటికి వస్తారన్న నేపథ్యంలో మిగతా కథ అంతా నడుస్తుంది. దయ్యాన్ని చూసి అందరూ భయపడి అదిరిపోయే కామెడీకి కాలం చెల్లిపోవడంతో ద్వితీయార్ధంలో ఆ సన్నివేశాలేవీ ఫలితాన్నివ్వలేదు. ఐతే బొమన్ ఇరానీ పాత్ర రంగప్రవేశంతో ఇది సగటు హార్రర్ కథ కాదని అర్థమవుతుంది. మారుతి చెప్పాలనుకున్న యునీక్ పాయింట్లోకి సినిమా అడుగు పెట్టాక 'రాజాసాబ్' తొలిసారిగా క్యూరియాసిటీ పెంచుతుంది. సినిమా మొత్తంలో దర్శకుడి మార్కు బలంగా కనిపించే.. ఈ కథ స్థాయిని పెంచే ఎపిసోడ్ అది. విలన్ తంత్రమేంటో తెలిసినపుడు.. తర్వాత హీరో అతణ్ని కౌంటర్ చేసినపుడు భలేగా అనిపిస్తుంది కానీ.. ఈ ఎపిసోడ్ ను నేర్పుగా షార్ప్ గా లాగించడంలో మారుతి కొంచెం తడబడ్డాడు. ప్రి క్లైమాక్స్ నుంచి భారీతనంతో కూడిన విజువల్ మాయాజాలంతో 'రాజాసాబ్' ఆకట్టుకుంటాడు కానీ.. ఎంతకీ తెగని విధంగా ఈ సన్నివేశాలు సా...గడం కొంత ప్రతికూలమైంది. విలన్ పాత్ర ఆడే 'ఆట' బాగున్నా.. తన పాత్ర చిత్రణే సరిగా లేకపోయింది. అలాగే హీరో-నానమ్మ ఎమోషన్ కూడా వర్కవుట్ కాలేదు. ఈ విషయాల్లో మారుతి జాగ్రత్త పడి ఉంటే.. అవసరం లేని ఫిల్లింగ్ ఎపిసోడ్లను పక్కన పెట్టి ఈ కథను ఇంకా షార్ప్ గా చెప్పగలిగి ఉంటే 'రాజాసాబ్' ఒక ప్రత్యేకమైన సినిమాగా నిలబడేది. కానీ ఇప్పుడు మాత్రం ఇది మిశ్రమానుభూతినే కలిగిస్తుంది.

**నటీనటులు:**

ప్రభాస్ పెర్ఫామెన్స్ గురించి మారుతి చెప్పిన మాటలు అతిశయోక్తి కాదు. చివరి 40 నిమిషాల్లో ప్రభాస్ పెర్ఫామెన్స్ హైలైట్ గా నిలుస్తుంది. ముఖ్యంగా హాస్పిటల్ ఎపిసోడ్లో బాగా చేశాడు. గత చిత్రాల్లో ముభావంగా.. అంతగా యాక్టివ్ గా ఉండని పాత్రలు చేసిన ప్రభాస్.. ఇందులో మాత్రం ఫుల్ జోష్ తో కనిపించాడు. తన స్టైలిష్ లుక్ ఆకట్టుకుంటుంది. కొన్ని చోట్ల ఏదో కృత్రిమత్వం ఇబ్బంది పెడుతుంది కానీ.. ఓవరాల్ గా ప్రభాస్ అభిమానులను అలరిస్తాడు. సినిమా అంతా అతడి చుట్టూనే తిరుగుతుంది. హీరోయిన్లు ముగ్గురూ అందాల విందు చేశారు. ముఖ్యంగా నిధి అగర్వాల్.. మాళవిక మోహనన్ అందాల ప్రదర్శనలో పోటీ పడ్డారు. వాళ్లను అందుకోసమే పెట్టారనిపిస్తుంది. వాళ్లకు సరైన పాత్రలూ ఇవ్వలేదు. వాటిలో పెర్ఫామెన్స్ కు స్కోపే లేదు. రిద్ధి కుమార్ క్యారెక్టర్ అయితే పూర్తిగా తేలిపోయింది. సంజయ్ దత్.. జరీనా వాహబ్ ఇద్దరికీ కీలక పాత్ర దక్కాయి. వాళ్లిద్దరి నటన ఆకట్టుకుంటుంది. కానీ వారి పాత్రల చిత్రణ సరిగా లేదు. బొమన్ ఇరానీ కనిపించిన కాసేపు తన ప్రాధాన్యాన్ని చాటుకున్నాడు. అమ్ము అభిరామి ఓకే. సత్య.. వీటీవీ గణేష్.. ప్రభాస్ శ్రీనుల కామెడీ పెద్దగా వర్కవుట్ కాలేదు.

**సాంకేతిక వర్గం:**

సంగీత దర్శకుడు తమన్ పనితనం గొప్పగా లేదు. అలా అని తీసిపడేసేలానూ లేదు. తన పాటల్లో శరత్ చంద్రికా.. నాచే నాచే (రీమిక్స్) బాగున్నాయి. మిగతావి గుర్తుంచుకునేలా లేవు. చివరి 40 నిమిషాల్లో తమన్ ఆర్ఆర్ అత్యున్నత స్థాయిలో సాగింది. సన్నివేశాలను బీజీఎంతో బాగా ఎలివేట్ చేశాడు. కానీ అంతకుముందు వరకు ఆర్ఆర్ అంత ప్రత్యేకంగా ఏమీ అనిపించదు. బీజీఎం ఎక్కడో విన్నట్లే అనిపిస్తుంది. కొన్ని సీన్లలో 'రాక్షసుడు' స్కోర్ గుర్తుకొస్తుంది. కార్తీక్ పళని ఛాయాగ్రహణం బాగుంది. విజువల్స్ ఆద్యంతం ఆకట్టుకుంటాయి. వీఎఫెక్స్ టీం కష్టం తెరపై కనిపిస్తుంది. సంబంధిత సన్నివేశాలను భారీగా తీర్చిదిద్దారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ ప్రొడక్షన్ వాల్యూస్ విషయంలో ఏమాత్రం రాజీ పడలేదు. భారీగా సినిమాను తీర్చిదిద్దారు. రైటర్ కమ్ డైరెక్టర్ మారుతి సగటు హార్రర్ కథకే ఒక డిఫరెంట్ టచ్ ఇవ్వాలని చూశాడు. కథలోని ఆ ట్విస్ట్ ఆకట్టుకుంటుంది. దాని మీద అతను బాగానే కసరత్తు చేశాడు. కానీ ఈ కథకు స్క్రీన్ ప్లే మాత్రం సరిగా కుదరలేదు. అసలు కథలోకి వెళ్లడానికి ముందు పెట్టిన కాలక్షేపం ట్రాక్స్ సినిమాకు పెద్ద మైనస్ అయ్యాయి. సగటు కమర్షియల్ సినిమాలా అన్నీ మిక్స్ చేయాలని చూడడం ప్రతికూలంగా మారింది. రైటింగ్-మేకింగ్ లో మారుతి కష్టాన్ని తక్కువ చేయలేం కానీ.. ఎగ్జిక్యూషన్ ఇంకా మెరుగ్గా ఉండాల్సింది.



# ప్రెగ్నెంట్ పుకార్లకు చెక్ పెట్టిన అవికాగోర్..

అవికా గోర్.. ఈ పేరు పెద్దగా తెలియకపోయినా చిన్నారి పెళ్లికూతురు అని చెప్పగానే ఇట్టే గుర్తుపట్టేస్తారు. 'బాలికా వధు' అనే పేరుతో హిందీలో మొదలైన ఈ సీరియల్.. తెలుగులో 'చిన్నారి పెళ్లికూతురు' గా వచ్చి ఏకంగా దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకుంది. ఇందులో చిన్నారి పెళ్లికూతురు గెటప్ లో తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది అవికా గోర్. అలా చైల్డ్ ఆర్టిస్ట్ గా సీరియల్స్ ద్వారా కెరియర్ మొదలుపెట్టిన ఈ చిన్నది.. 2013లో రాజ్ తరుణ్ హీరోగా వచ్చిన 'ఉయ్యాల జంపాల' సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది అవికా గోర్.ఈ సినిమా తర్వాత లక్ష్మి రావే మా ఇంటికి, సినిమా చూపిస్త మావ, ఎక్కడికి పోతావు చిన్నవాడా, టెన్త్ క్లాస్ డైరీస్ , షణ్ముఖ, రాజు గారి గది 3 వంటి చిత్రాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇకపోతే తన అందంతోనే కాదు నటనతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిన ఈమె వరసగా ఓటీటీ సిరీస్ లు చేస్తూ దూసుకుపోతోంది. ఇకపోతే కెరియర్ పీక్స్ లో ఉండగానే హైదరాబాదులో మ్యూచువల్ ఫ్రెండ్స్ ద్వారా ప్రముఖ ఎంటర్ ప్రేన్యూర్ మిలింద్ చాద్వానీతో 2020లో పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి ప్రేమగా మారింది. ఇక 2025 జూన్లో వీరిద్దరూ ఎంగేజ్మెంట్ కూడా చేసుకున్నారు. తనను ఎంతగానో ఆదరించిన బుల్లితెర ఆడియన్స్ సమక్షంలో పెళ్లి చేసుకోవాలనుకున్న ఈమె.. అందులో భాగంగానే పతీ పత్నీ ఔర్ పంగా అనే రియాలిటీ షోలో పెళ్లి చేసుకుంది.ఇదిలా ఉండగా పెళ్లయిన మూడు నెలలకే ఈమె గర్భవతి అయ్యింది అంటూ గత కొద్ది రోజులుగా వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలు రావడానికి కారణం ఇటీవల వీరిద్దరూ కలిసి ఒక వీడియో విడుదల చేశారు. అందులో "త్వరలోనే కొత్త ప్రయాణం మొదలుకానందుని" ప్రకటించారు. అందులో అవికా మాట్లాడుతూ.." చాలా పెద్ద విషయం రాబోతోంది" అని చెప్పింది. దీంతో నెటిజన్స్ అందరు ఈమె గర్భవతి కాబోతోంది అని ఊహించుకొని శుభాకాంక్షలు చెప్పడం మొదలుపెట్టారు. ఇటు ఈ పుకార్లకు వీరిద్దరు చెక్ పెట్టే ప్రయత్నం కూడా చేయకపోవడంతో ఇవి మరింత వ్యాపించాయి.ఇకపోతే ఈ వార్తలు దావాణంలా వ్యాపిస్తున్న నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె మాట్లాడుతూ.." నేను ప్రెగ్నెంట్ అయ్యాను అంటూ వస్తున్న వార్తలన్నీ అవాస్తవం. అలాంటి విషయం ఏమీ లేదు." అని క్లారిటీ ఇచ్చింది. మొత్తానికైతే అభిమానులు తొందరపడి తప్పుడు నిర్ణయాలకు వచ్చారని కూడా కామెంట్ చేసింది. ఏది ఏమైనా ఇన్ని రోజులు ప్రెగ్నెంట్ అంటూ వస్తున్న వార్తలకు ఒక్క మాటతో క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం అవికా గోర్ చేసిన ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM